ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖప్ర అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 19 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 234 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ రఘురాంరెడ్డి..




# ఓరుగల్లుకు నిధుల వరద



- రూ.4962 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- అధికంగా భూగర్భ డ్రైనేజీకి రూ.4,170 కోట్లు
- విమానాశ్రయ భూసేకరణకు రూ. 205 కోట్లు
- కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు 161 కోట్లు
- నేడు వరంగల్ పర్యటనకు సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రజా పాలన విజయోత్సవ సభకు హాజరు
- కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించనున్న సీఎం
- 22 జిల్లాల మహిళా భవనాలకు శంకుస్థాపన
- ఎంజీఎంలో ట్రాన్స్‌జెండర్ క్లినిక్ ప్రారంభం
- మహిళల రుణాల చెక్కుల పంపిణీకి శ్రీకారం
- హైదరాబాద్‌కు దీటుగా వరంగల్: శ్రీధర్‌బాబు

హైదరాబాద్/వరంగల్/హనుమకొండ, నవంబరు 18 : రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండో పెద్ద నగరంగా ఉన్న వరంగల్ అభివృద్ధిపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. వరంగల్ నగరంలో వివిధ అభివృద్ధి పనుల కోసం గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.4962.47 కోట్లు మంజూరు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని పనులకు పరిపాలన అనుమతులు కూడా మంజూరు చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవ సభలు నిర్వహిస్తోంది. 20 రోజులపాటు నిర్వహించనున్న ఈ సభల ద్వారా ఏడాది కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తున్న తీరు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాల ప్రగతిని వివరించనుంది 2లో...



## బీఆర్ఎస్ పనైపోయింది

- ఆ పార్టీలో తండ్రి, కొడుకు, బిడ్డే మిగులుతారు..
- హరీశ్, మిగతా వాళ్లు వేరే దారి చూసుకుంటారు
- బీఆర్ఎస్ పదేళ్ల, ప్రస్తుత పాలనపై చర్చకు సిద్ధమేనా?
- గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలకే కేసీఆర్ టైమ్ ఇవ్వలేదు
- కాంగ్రెసలో పూర్తి స్వేచ్ఛ.. కార్యకర్తలూ సీఎంను కలవొచ్చు
- కష్టపడ్డ కార్యకర్తలను స్థానిక ఎన్నికల్లో గెలిపించుకుంటాం
- ఈ ఐదేళ్లే కాదు.. వచ్చే ఐదేళ్లూ కాంగ్రెస్ పార్టీదే అధికారం
- రాహుల్ ప్రధాని కావడం ఖాయం: టీపీసీసీ చీఫ్ మహేశ్
- సంగారెడ్డిలో భారీ ర్యాలీతో స్వాగతం పలికిన జగ్గారెడ్డి

2 లో

సంగారెడ్డి, నవంబరు 18 : తెలంగాణలో బీఆర్ఎస్ పనైపోయిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆ పార్టీలో కేసీఆర్, ఆయన కొడుకు, బిడ్డ మాత్రమే మిగులుతారని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావుతోపాటు మిగతా వారందరూ పలాయనం చిత్తగించి వేరే దారి చూసుకోవడం ఖాయమని జోస్యం చెప్పారు. సంగారెడ్డిలో సోమవారం..



# మణిపూర్ పరిస్థితే లగచర్లలోనూ

- హక్కుల కోసం 9 నెలలుగా గిరిజనుల పోరాటం
- దమనకాండపై రాహుల్, మోదీ స్పందించాలి
- రూ.60 లక్షలు భూమికి రూ.8 లక్షలైనా ఇవ్వరా?
- రేవంత్ రెడ్డి సోదరుడికి ఏ హెూదాతో ప్రోటోకాల్?
- ప్రభుత్వాన్ని అస్థిరపర్చం.. రేవంతే ఐదేళ్లూ ఉండాలి
- ఆ తర్వాత 15 ఏళ్లు మేమే.. ఢిల్లీలో కేటీఆర్

న్యూఢిల్లీ, నవంబరు 18:

తెలంగాణలోని లగచర్లలోనూ మణిపూర్ వంటి పరిస్థితే ఉందని, అక్కడి గిరిజనుల గోడు దేశమంతా వినాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. తెలంగాణలో గిరిజనులకు న్యాయం దక్కడం లేదని, అందుకే వారి సమస్యను దేశ రాజధాని ఢిల్లీకి తీసుకొచ్చామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అస్థిరపరచాల్సిన అవసరం తమకు లేదని, ఐదేళ్లూ ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరుకుంటున్నామన్నారు. ఢిల్లీకి కావాల్సిన మూటలు అందించగల సత్తా రాష్ట్రంలో రేవంత్ రెడ్డికి మాత్రమే ఉందన్నారు. అందుకే ఆయనే ఐదేళ్లూ ముఖ్యమంత్రిగా ఉంటాడని భావిస్తున్నానని, ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఆ తర్వాత 15ఏళ్లు అధికారం తమదేనన్నారు. సోమవారం ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో లగచర్ల బాధితులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తొలుత లగచర్ల ఘటన, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిల గత వ్యాఖ్యల వీడియోను ప్రదర్శించారు. ఆ తర్వాత కేటీఆర్ మాట్లాడుతూ మణిపూర్, ముంబైలోని ధారావి, యూపీలోని ఝాన్సీ ఘటనపై తాము విచారం వ్యక్తం చేస్తున్నామని, లగచర్ల ఘటన వాటికంటే తక్కువేం కాదన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గిరిజన మహిళలపై చేసిన అఘాయిత్యాలను దేశ ప్రజలందరికీ తెలిసేలా చేసేందుకే ఢిల్లీకి వచ్చామన్నారు. రైతులు, బీసీ, దళితులు, గిరిజనుల సంక్షేమం గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పదే పదే ప్రస్తావిస్తారని.. 2లో...


# అరెస్టులు ఆపండి..

- దోషుల్ని వదిలి.. నిర్దోషుల్ని అరెస్ట్ చేశారు
- లగచర్ల ఘటనపై నివేదిక ఇవ్వాలని సీఎస్, డీజీపీని ఆదేశించాం
- ఎవరైనా ఇబ్బంది పెడితే నాకు ఫోన్ చేయండి
- బాధితులతో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్



వికారాబాద్/కంది/పరిగి/బొంరాసపేట్, నవంబరు 18: లగచర్ల ఘటనలో పోలీసులు వ్యవహరించిన తీరుపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాట్రోత్ హుస్సేన్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దోషుల్ని వదిలేసి, నిర్దోషులను అరెస్ట్ చేశారని మండిపడ్డారు. గ్రామంలోని అమాయకులపై పోలీసులు ఇష్టారీతిలో దాడి చేసినట్లు విచారణలో తెలిసిందన్నారు. 2లో...

## తెలుగు రాష్ట్రాల్లోని కొత్త రైల్వే లైన్లపై కేంద్రం సమీక్ష



న్యూఢిల్లీ, నవంబరు 18 : పీఎం గతిశక్తి పథకం అమలులో భాగంగా ఏర్పాటు చేసిన నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్(ఎన్‌పీజీ) 83వ సమావేశంలో సికింద్రాబాద్–వాడి, బళ్లారి–చిక్కజాజూరు మధ్య కొత్త రైల్వే లైన్ల నిర్మాణంపైౖ కేంద్ర ప్రభుత్వ అధికారులు సమీక్ష చేశారు. పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం(డీపీఐఐటీ) అదనపు కార్యదర్శి రాజీవ్‌సింగ్ ఠాకూర్ అధ్యక్షతన సోమవారం ఈ సమావేశం జరిగింది.

## అమెరికా పోలీసుల అదుపులో అన్మోల్ బిష్ణోయ్



ముంబయి, నవంబరు 18: గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్‌ను అమెరికాలోని కాలిఫోర్నియా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం అందింది. ముంబయిలోని బాంద్రాలో సినీహీరో సల్మాన్‌ఖాన్ ఇంటివద్ద జరిగిన కాల్పులు, ఎన్‌సీపీ నాయకుడు బాబా సిద్ధిఖీ హత్య కేసులో అన్మోల్ నిందితుడిగా ఉన్నాడు. దీనిపై దర్యాప్తు జరిపిన పోలీసులు పరారీలో ఉన్న అన్మోల్‌పై నాన్‌బెయిల్‌బుల్ వారెంటును జారీ చేశారు. మరో రెండు క్రిమినల్ కేసుల్లో ఎన్ఐఏ కూడా విచారణ జరుపుతోంది. దాదాపు 20 [illegible]



# నియంతలా సీఎం రేవంత్ ప్రవర్తన

- రైతులకు సీఎం సోదరుడి బెదిరింపులు: అరుణ
- లగచర్లపై పార్లమెంటులో తీర్మానం: ఈటల
- సంగారెడ్డి జిల్లా జైల్లో గ్రామస్థులకు పరామర్శ

కంది, నవంబరు 18 :

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక నియంతలా ప్రవర్తిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణఅన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్, అధికారులపై దాడి కేసులో అరెస్టై సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల గ్రామస్థులను ఆమె సోమవారం ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి మాట్లాడారు. ఫార్మా పరిశ్రమకు భూములు ఇవ్వబోమని 8 నెలలుగా రైతులు, పేదలు ఆందోళన చేస్తున్నారన్నారు. కానీ వారి భూములను లాక్కునేందుకు సీఎం ప్రయత్నిస్తున్నారన్నారు. భూములను బలవంతంగా లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారన్నారు. అధికారులపై దాడి ఘటనలో కాంగ్రెస్ వాళ్లు కూడా ఉన్నారని, వారిని విడిచిపెట్టి ఆరోపించారు.దాడి జరిగిన రోజున అర్ధరాత్రి పోలీసులు గ్రామస్థుల ఇళ్లలోకి చొరబడి దాడి చేశారన్నారు. అరెస్ట్ చేసిన వారిపై 'థర్డ్ డిగ్రీ' ప్రయోగించి వారి కాళ్లు, చేతులు కమిలిపోయేలా కొట్టారన్నారు. సీఎంకు తనను ఓటేసి గెలిపించిన ప్రజల కంటే ఫార్మా కంపెనీలపైనే ప్రేమ ఎక్కువైందన్నారు. రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టిన 11 నెలలకే పేదల ఉసురుపోసుకుంటున్నారన్నారు.

# ఓరుగల్లుకు నిధుల వరద..

**హైదరాబాద్/వరంగల్/హనుమకొండ, నవంబరు 18 :** రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండో పెద్ద నగరంగా ఉన్న వరంగల్ అభివృద్ధిపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. వరంగల్ నగరంలో వివిధ అభివృద్ధి పనుల కోసం గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.4962.47 కోట్లు మంజూరు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని పనులకు పరిపాలన అనుమతులు కూడా మంజూరు చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవ సభలు నిర్వహిస్తోంది. 20 రోజులపాటు నిర్వహించనున్న ఈ సభల ద్వారా ఏడాది కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తున్న తీరు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాల ప్రగతిని వివరించనుంది. ఈ విజయోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సెంటిమెంట్ ప్రకారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీ మైదానాన్ని తొలి వేదికగా ఎంచుకున్నారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రైతు డిక్లరేషన్ సభ నిర్వహించిన హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలోనే మంగళవారం ప్రజాపాలన విజయోత్సవ సభను నిర్వహిస్తున్నారు. ఈ సభకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో.. వరంగల్ అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ వివరాలను మంగళవారం పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించనున్నారు.

**నెరవేరనున్న 30 ఏళ్ల కల..**

వరంగల్ అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల్లో అత్యధికంగా వరంగల్ భూగర్భ డ్రైనేజీకి రూ.4,170 కోట్లు కేటాయించింది. దీంతో వరంగల్ నగర ప్రజల 30 ఏళ్ల కలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సాకారం చే యనుంది. జూన్ 29న సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండలో పర్యటించి, కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో భూగర్భ డ్రైనేజీ కోసం ప్రతిపాదనలు తయారు పంపించాలని నగర కమిషనర్‌ను ఆదేశించారు. ఆ తర్వాత అధికారుల నుంచి వచ్చిన ప్రతిపాదనల మేరకు ఈ మొత్తాన్ని కేటాయించారు. ఈ నిధులను నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు ముంపు ప్రాంతాలకు నష్టం జరగకుండా కాలువల అభివృద్ధి, తాగునీటి సరఫరాను మెరుగు పరచడం, నీటి వనరులకు పునరుజ్జీవం కల్పించడం, జలాశయాల నిర్వహణ ప్రణాళికకు బ్లూ, గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూపకల్పనతో పాటుగా విద్యుత్తు, టెలిఫోన్, కేబుల్, ఇంటర్నెట్ తదితర సేవలకు ఆటంకం కలగకుండా భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టడం కోసం వినియోగించనున్నారు. తొలి విడతలో రూ.3,087 కోట్లు, రెండో విడతలో రూ.597కోట్లు, మూడో విడతలో రూ.486 కోట్లు విడుదల చేస్తారు. ఈ మేరకు పనులను మూడు విడతల్లో పూర్తి చేయనున్నట్లు ప్రభుత్వం జీవోలో వెల్లడించింది. దీంతోపాటు మామునూరు ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి భూసేకరణకూ నిధులు మంజూరు చేసింది. మొత్తం 949 ఎకరాల్లో విమానాశ్రయాన్ని అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 669 ఎకరాలు ఉండగా.. అదనంగా మరో 280 ఎకరాలను సేకరించనుంది. ఇందుకోసం రూ.205 కోట్లు కేటాయించింది.

**మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు నిధులు..**

ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పరిశ్రమలు నెలకొల్పిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధికీ ప్రభుత్వం రూ.194 కోట్లు కేటాయించింది. టెక్స్‌టైల్ పార్క్‌కు భూములు ఇచ్చిన 863 మంది రైతులకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వనున్నారు. ఇందుకోసం రూ.43.15 కోట్లు కేటాయించారు. దీంతోపాటు మెగా టెక్స్‌టైల్ టౌన్‌షిప్‌లో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తు సోమవారం జీవో జారీ చేశారు. ఇక హనుమకొండలో ఏర్పాటుచేసిన కాళోజీ కళాక్షేత్రానికి అదనంగా మరో రూ.85 కోట్లు మంజూరు చేశారు. అలాగే పరకాల నుంచి ఎర్రగట్టు గుట్ట వరకు రోడ్డు విస్తరణ చేపట్టేందుకు రూ.65 కోట్లు, కరీంనగర్-హన్మకొండ ప్రధాన రహదారిపై నయీంనగర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.8.3 కోట్లు మంజూరు చేశారు. ఇవే కాకుండా.. వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ భవనానికి రూ.32.50 కోట్లు, ఇన్నర్ రింగు రోడ్డుకు రూ.80 కోట్లు, పాలిటెక్నిక్ కాలేజీ కొత్త భవన నిర్మాణానికి రూ.28 కోట్లు, గ్రేటర్ వరంగల్ మునిసిపాలిటీ పరిధిలో రోడ్ల నిర్మాణాలకు 49.50 కోట్లు వరంగల్ ఉర్దూ భవన్, షాదీ ఖానాలకు 1.50 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది.

**సీఎం పర్యటన సాగుతుందిలా..**

వరంగల్ పర్యటనలోభాగంగా సీఎం రేవంత్ మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు హయగ్రీవచారి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకోనున్నారు. 3గంటలకు ప్రజాకవి కాళోజీ నారాయణరావు పేరిట రూ.92 కోట్ల వ్యయంతో నిర్మించిన కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభిస్తారు. కవులు, కళాకారులతో ముచ్చటిస్తారు. మధ్యాహ్నం 3.10 గంటలకు అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి మ.3.20కి ఆర్ట్స్ కాలేజీకి చేరుకుంటారు. మధ్యాహ్నం 3.50 గంటల వరకు ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను పరిశీలించి, ఎస్‌హెచ్‌జీ, ఎంఎస్, జడ్ఎస్ మహిళా గ్రూపు సభ్యులతో మాట్లాడనున్నారు. మధ్యాహ్నం 3.55 గంటలకు విజయోత్సవ సభ వేదికపైకి చేరుకుంటారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో నిర్మించనున్న 22 మహిళా శక్తి భవనాలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్రంలో పది జిల్లాలో ఇప్పటికే ఈ భవనాలు ఉండగా, మిగిలిన జిల్లాల్లో కొత్తగా నిర్మించనున్నారు. ఎంజీఎంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌నూ ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభిస్తారు. మహిళలకు బ్యాంకు లింకేజీ చెక్కులను పంపిణీ చేస్తారు., అనంతరం విజయోత్సవ సభలో ప్రసంగిస్తారు. సాయంత్రం 5గంటలకు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు.

**హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ అభివృద్ధి: శ్రీధర్‌బాబు**

**హనుమకొండ సిటీ/వడ్డెపల్లి, నవంబరు 18 :** వరంగల్ నగరాన్ని హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి డి.శ్రీధర్‌బాబు అన్నారు. ఎన్నికల సమయంలో వరంగల్ అభివృద్ధికి ఇచ్చిన హామీలను ఏడాదిలోనే నెరవేరుస్తున్నామని తెలిపారు. హనుమకొండలో మంగళవారం నిర్వహించనున్న విజయోత్సవ సభ ఏర్పాట్లను మంత్రి కొండా సురేఖ, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని, పదేళ్ల బీఆర్ఎస్ పాలన నిర్లక్ష్యం, స్వార్థపూరిత పాలనే ఇందుకు కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సమస్యల పరిష్కారం సవాలుగా మారిందని, అయినా భయపడకుండా ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటనూ నిలబెట్టుకుంటున్నామని తెలిపారు.

# మణిపూర్ పరిస్థితే లగచర్లలోనూ

**న్యూఢిల్లీ, నవంబరు 18:** తెలంగాణలోని లగచర్లలోనూ మణిపూర్ వంటి పరిస్థితే ఉందని, అక్కడి గిరిజనుల గోడు దేశమంతా వినాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. తెలంగాణలో గిరిజనులకు న్యాయం దక్కడం లేదని, అందుకే వారి సమస్యను దేశ రాజధాని ఢిల్లీకి తీసుకొచ్చామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అస్థిరపరచాల్సిన అవసరం తమకు లేదని, ఐదేళ్లూ ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరుకుంటున్నామన్నారు. ఢిల్లీకి కావాల్సిన మూటలు అందించగల సత్తా రాష్ట్రంలో రేవంత్ రెడ్డికి మాత్రమే ఉందన్నారు. అందుకే ఆయనే ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటాడని భావిస్తున్నానని, ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఆ తర్వాత 15ఏళ్లు అధికారం తమదేనన్నారు. సోమవారం ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో లగచర్ల బాధితులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తొలుత లగచర్ల ఘటన, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిల గత వ్యాఖ్యల వీడియోను ప్రదర్శించారు. ఆ తర్వాత కేటీఆర్ మాట్లాడుతూ మణిపూర్, ముంబైలోని ధారావి, యూపీలోని ఝాన్సీ ఘటనపై తాము విచారం వ్యక్తం చేస్తున్నామని, లగచర్ల ఘటన వాటికంటే తక్కువేం కాదన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గిరిజన మహిళలపై చేసిన అఘాయిత్యాలను దేశ ప్రజలందరికీ తెలిసేలా చేసేందుకే ఢిల్లీకి వచ్చామన్నారు. రైతులు, బీసీ, దళితులు, గిరిజనుల సంక్షేమం గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పదే పదే ప్రస్తావిస్తారని, అయితే రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో గిరిజన మహిళల ఆవేదనను రాహుల్ వినాలన్నారు. అర్ధరాత్రి పోలీసులు వచ్చి ఎలా లైంగిక దాడులు చేస్తున్నారో, ఎలా శారీరకంగా హింసించారో, ఎలా అరెస్టులు చేస్తున్నారో లగచర్ల బాధితులు వివరంగా చెబుతున్నారని, ఆ దమనకాండపై ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. దేశంలో తెలంగాణ అనే రాష్ట్రం ఉందని ప్రధాని మరిచిపోయారా? అని వ్యాఖ్యానించారు. 50 నుంచి 60 ఏళ్లుగా ఇవే భూములపై ఆధారపడి బతుకున్నామని, రేవంత్‌రెడ్డి అల్లుడి ఫార్మా కంపెనీ కోసం తమ భూములను కోల్పోవాలా? అని గిరిజనులు ప్రశ్నిస్తున్నారన్నారు. తెలంగాణలో చిన్నపిల్లలు పిలిచినా వస్తానని చెప్పిన రాహుల్‌కు గిరిజన మహిళ ఆక్రందనలు ఎందుకు వినిపించటం లేదన్నారు. రాజ్యాంగ పరిరక్షణ అంటూ రాహుల్ మాటలు చెప్పడం కాదని, కాంగ్రెస్ ముఖ్యమంత్రి అరాచకాలను ఆపాలన్నారు.

**9 నెలలుగా పోరాడుతుంటే...**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచిగిరిజనుల భూములు లాక్కునే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఫార్మా విలేజ్ కోసం తమ భూములు ఇవ్వబోమని 9 నెలలుగా లగచర్ల రైతులు పోరాటం చేస్తుంటే ముఖ్యమంత్రి సహా ఎవరూ వారికి సమయం ఇవ్వలేదన్నారు. కలెక్టర్ వచ్చినప్పుడు నిరసన తెలిపినందుకు వారిని అరెస్టు చేశారన్నారు. దాదాపు 30 మంది రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్నారు. సంగారెడ్డి జైలుకెళ్లి చూశామని, వాళ్లు నడవలేకపోతున్నారని తెలిపారు. కొట్టామని జడ్జి ముందు చెబితే మళ్లీ కొట్టి కుటుంబ సభ్యులపై కేసులు పెడతామని బెదిరిస్తున్నారన్నారు. లగచర్లలోనే కాదని, భూములు ఇవ్వబోమని సంగారెడ్డిలో కూడా రైతులు ఆందోళన చేశారన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా వాళ్ల ఫ్యామిలీ ప్యాకేజ్‌గా మార్చేస్తున్నారన్నారు. తాము ఫార్మాసిటీ కోసం దాదాపు 14 వేల ఎకరాల భూమి సేకరించామని, అయితే తాము రైతులను ఒప్పించి, మెప్పించి వారికి సరైన పరిహారం ఇచ్చామన్నారు. భూమి ఇచ్చే రైతులకు అన్యాయం జరగవద్దని కాంగ్రెస్ పార్టీయే భూసేకరణ చట్టం తీసుకొచ్చిందని, కానీ తెలంగాణలో గిరిజనుల భూముల విలువ రూ.60 లక్షలు ఉంటే, కనీసం రూ.8 లక్షలు కూడా ఇవ్వడం లేదన్నారు.

**రేవంత్ ప్రైవేట్ సైన్యంగా పోలీసులు**

సీఎం రేవంత్ రెడ్డికి ప్రైవేట్ సైన్యంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. సీఎం సోదరుడు రైతులను బెదిరిస్తూ, పాల్పడుతున్న అరాచకాలపై ఇప్పటికీ ఒక్క కేసు కూడా పెట్టలేదన్నారు. ఆయన వార్డు సభ్యుడు కూడా కాదని, కానీ ఆయనకు ప్రోటోకాల్ ఇచ్చి కలెక్టర్ వచ్చి స్వాగతం పలుకుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అకృత్యాలపై, ప్రజల సమస్యలపై బీజేపీ నాయకులు మాట్లాడటం లేదన్నారు. లగచర్ల బాధితులకు ఎస్సీ, ఎస్టీ, మహిళా, మానవ హక్కుల కమిషన్ల ద్వారా న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందని కేటీఆర్ అన్నారు. అఘాయిత్యాలకు పాల్పడిన పోలీసులకు నోటీసులు ఇస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. కేంద్రానికి కూడా మనసుంటే ఈ విషయంలో వెంటనే విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# నియంతలా సీఎం రేవంత్ ప్రవర్తన

**కంది, నవంబరు 18 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక నియంతలా ప్రవర్తిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్, అధికారులపై దాడి కేసులో అరెస్టై సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల గ్రామస్థులను ఆమె సోమవారం ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఫార్మా పరిశ్రమకు భూములు ఇవ్వబోమని 8 నెలలుగా రైతులు, పేదలు ఆందోళన చేస్తున్నారన్నారు. కానీ వారి భూములను లాక్కునేందుకు సీఎం ప్రయత్నిస్తున్నారన్నారు. భూములను బలవంతంగా లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారన్నారు. అధికారులపై దాడి ఘటనలో కాంగ్రెస్ వాళ్లు కూడా ఉన్నారని, వారిని విడిచిపెట్టి మిగతా పార్టీల వారిని అరెస్ట్ చేశారని ఆరోపించారు.దాడి జరిగిన రోజున అర్ధరాత్రి పోలీసులు గ్రామస్థుల ఇళ్లలోకి చొరబడి దాడి చేశారన్నారు. అరెస్ట్ చేసిన వారిపై 'థర్డ్ డిగ్రీ' ప్రయోగించి వారి కాళ్లు, చేతులు కమిలిపోయేలా కొట్టారన్నారు. సీఎంకు తనను ఓటేసి గెలిపించిన ప్రజల కంటే ఫార్మా కంపెనీలపైనే ప్రేమ ఎక్కువైందన్నారు. రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టిన 11 నెలలకే పేదల ఉసురుపోసుకుంటున్నారన్నారు. సీఎం అహంకారం వీడి లగచర్ల బాధితులను వెంటనే విడుదల చేయాలని డీకే అరుణ డిమాండ్ చేశారు. ఫార్మా సిటీ పేరుతో భూములను సేకరించి వాటిని రియల్ ఎస్టేట్ బ్రోకర్లకు అప్పనంగా ఇస్తే ఊరుకోమని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. కొడంగల్ నియోజకవర్గంలో సీఎం సోదరుడి అరాచకాలు ఎక్కువయ్యాయని, ఆయన ప్రజలపై దౌర్జన్యం చేస్తున్నాడని ఆరోపించారు. లగచర్ల ఘటన తర్వాత అక్కడికి వెళ్లాడానికి పోలీసులు ఎవ్వరినీ అనుమతించకపోయినా, సీఎం సోదరుడు మాత్రం 50 వాహనాల్లో వెళ్లి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాడన్నారు. సీఎం బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ విషయమై పార్లమెంటులో హక్కుల తీర్మానం ప్రవేశపెడతామన్నారు.

**లగచర్ల వెళ్తున్న ఈటల, డీకే అరుణ అరెస్టు**

**మొయినాబాద్/నార్సింగ్, నవంబరు 18:** లగచర్ల రైతులను పరామర్శించేందుకు వెళుతున్న బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని మొయినాబాద్ పోలీసులు అడ్డుకున్నారు. సోమవారం సాయంత్రం మొయినాబాద్ ఠాణా ఎదుట రోడ్డుపై బారికేడ్లు అడ్డుపెట్టి ఎంపీలు, ఎమ్మెల్యేల కార్లను ఆపేశారు. దీంతో వారు దిగకుండా కారులోనే కూర్చున్నారు. సమాచారం తెలుసుకున్న స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పోలీసులు ఎంపీలు, ఎమ్మెల్యేను బలవంతంగా వారి కారుల్లో నుంచి దింపి అరెస్టు చేసి పోలీసు వాహనాల్లో నార్సింగ్ ఠాణాకు తరలించారు. డీకే అరుణ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఓ చేతకాని దద్దమ్మ అని, దమ్ముంటే రాజీనామా చేసి కొడంగల్‌లో మళ్లీ పోటీ చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. "మేం రౌడీలం కాదు. పార్లమెంట్ సభ్యులం. మమ్మల్ని ఎలా అడ్డుకుంటార'ని పోలీసులపై ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు.


# కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి,ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి న్యూడెమోక్రసీ

**– రైతు పంట రుణాల మాఫీ పూర్తి స్థాయిలో జరగలేదు రెండు లక్షల రూపాయల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలి**

**– మూసీనది ప్రక్షాళన,హైడ్రా పేరుతో పేద ప్రజల ఇండ్లను కూల్చటం సరికాదు**

**– తిరుమలయపాలెం పత్రికా విలేకరుల సమావేశంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసి రాష్ట్ర నేత ఆవునూరి మధు**

**తిరుమలాయపాలెం :** సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశం లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు రైతాంగానికి యావత్ ప్రజానీకానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నీటి మీద బుడగలాగనే మారిపోయాయి తప్ప ఆచరణలో అవి ఒకటి కూడా అమలయ్యే పరిస్థితి కనపడుతలేదు అని రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఎంతో ఆశాజనకంగా చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతుల పాలిట శాపంగా మారిందని ఇంతవరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయలేదని సగం కంటే ఎక్కువ మందిని రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని 31 వేల కోట్లు ప్రకటిస్తామని కేవలం 18 వేల కోట్లకే పరిమితమై రుణమాఫీ చేసిందని వారు అన్నారు. రైతాంగాన్ని పంటకు పెట్టుబడి కోసం రైతు బీమా రైతులకు భరోసాగా ఎకరానికి 7500 వేస్తామని చెప్పి ఇంతవరకు వేయలేదని, అంతేకాకుండా ప్రతి వరి గింజా ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా కొంటాది అని దానికి మద్దతు ధర ప్రకటిస్తామని చెప్పి అనేక వాగ్దానాలు చేసి రైతులకు కింటాకు 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇంతవరకు ధాన్యాన్ని కొనుగోలులో చేసే విషయంలో ప్రభుత్వం చొరవ చూపకుండా నత్తనడకన సాగుతుందని వారు అన్నారు. ఒకపక్క పత్తి రైతులు మరోపక్క రెండు లక్షల రుణమాఫీ బాధితులు మరోపక్క మూసీ నది పరివాహక ప్రాంతాన్ని ప్రక్షాళన చేస్తున్నామని చెప్పి రేవంత్ రెడ్డి గారు పదేపదే మాట్లాడుతున్నారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో ఎక్కువ మంది ప్రజలు పేదవారే ఉన్నారని వారికి ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా హైడ్రా పేరుతో పవనాలను కూల్చివేయటాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుందనీ పెట్టుబడిదారులు గాని, భూస్వాములు గాని, లేదు కార్పొరేట్ శక్తులు గాని ఆ మూసి నది పరివాహక ప్రాంతాలలో ఎవరు లేరు అని పేద ప్రజలను అనేక రకాలుగా వారి గృహాలను కూల్చివేయటం సరికాదని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ అఖిలభారత రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వై ప్రకాష్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో కాలయాపన చేస్తుందని గత ప్రభుత్వాలు సర్వేలు చేసి ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని ఆ సర్వే వలన ప్రజలకు ఎలాంటి



ఉపయోగాలు లేవని అనవసరమైన సర్వేలు చేసి ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని వారు అన్నారు ప్రజల పట్ల రైతాంగం పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలని ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే గత పాలకులు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి ప్రజల మహిళా సంఘం (పిఓడబ్ల్యు)జిల్లా కార్యదర్శి జానకి జిల్లా నాయకులు సుభాహన్ పోలే పొంగు నాగయ్య,బ్రహ్మచారి, శ్రీనివాసరెడ్డి,లక్ష్మణ్, పట్టాభి, తదితరులు పాల్గొన్నారు

# కాగ్ చీఫ్‌గా సంజయ్ మూర్తి

**న్యూఢిల్లీ, నవంబరు 18:** కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) చీఫ్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ మూర్తి నియమితులయ్యారు. ప్రస్తుత కాగ్ చీఫ్ జీసీ ముర్ము పదవీకాలం బుధవారంతో ముగియనుంది. ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసిన సంజయ్.. 1989లో ఐఏఎసకు ఎంపికై.. హిమాచల్ క్యాడర్‌లో సేవలందించారు. 2002-07 మధ్యకాలంలో కేంద్ర సర్వీసుల్లో భాగంగా.. పర్యావరణ, అటవీ, ఐటీ మంత్రిత్వ శాఖల్లో పనిచేశారు. ఐటీలో ఉన్నప్పుడే.. హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్మార్ట్ గవర్నమెంట్(ఎన్ఐఎసజీ)లో మూడేళ్లు డైరెక్టర్‌గా కొనసాగారు. గురువారం ఆయన కాగ్ బాధ్యతలు చేపడతారు.

# 6 గ్యారంటీల అమలులో రేవంత్ డకౌట్

**హయత్‌నగర్, నవంబరు 18 :** ఆరు గ్యారంటీల అమలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డకౌట్ అయ్యారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్‌లో నిర్వహించిన క్రికెట్ ట్రోఫీలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పది సంవత్సరాలలో కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపితే ఒకే సంవత్సరంలో కాంగ్రెస్ వెనక్కు తీసుకుపోయిందని దుయ్యబట్టారు. ఆరు గ్యారంటీల దుకాణాన్ని బందు పెట్టి మూసీ సుందరీకరణ ముందు వేసుకున్నారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో మూసీ నది అభివృద్ధి కోసం రూ. 3,800 కోట్లతో 31 మురుగుశుద్ధి కేంద్రా(ఎసటీపీ)లు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. పేదల ఇళ్లు కూల్చి ముఖ్యమంత్రి హిట్ వికెట్ అయ్యాడని ఎద్దేవా చేశారు.

# బీఆర్ఎస్ పనైపోయింది

**సంగారెడ్డి, నవంబరు 18 :** తెలంగాణలో బీఆర్ఎస్ పనైపోయిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆ పార్టీలో కేసీఆర్, ఆయన కొడుకు, బిడ్డ మాత్రమే మిగులుతారని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావుతోపాటు మిగతా వారందరూ పలాయనం చిత్తగించి వేరే దారి చూసుకోవడం ఖాయమని జోస్యం చెప్పారు. సంగారెడ్డిలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సమావేశానికి మహేశ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ గతంలో బీజేపీతో కుమ్మక్కై సర్కార్‌ను కూలుస్తామంటూ బీఆర్ఎస్ ప్రగల్భాలు పలికిందని, ఇప్పుడు ఆ పార్టీ ఎమ్మెల్యేలే కాంగ్రెసలో చేరారని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే ట్యాగ్‌లైన్‌తో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నేతలు.. వాటిని విస్మరించారని ఆరోపించారు. నీళ్ల ప్రాజెక్టుల పేరిట కుంభకోణాలు చేశారని విమర్శించారు.నిధులన్నీ పక్కదారి పట్టించి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆరోపించారు. నియామకాల పేరిట నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆగం చేస్తే... తాము మరమ్మతులు చేసుకుంటూ వస్తున్నామని వివరించారు. బంగారు తెలంగాణ అంటూ కేసీఆర్ కుటుంబం బంగారుమయంగా మారిందని ధ్వజమెత్తారు. వారి పదేళ్ల పాలన, తమ పదకొండు నెలల పాలనపై హరీశ్‌రావు చర్చకు రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పాలనలో హంగులు, ఆర్భాటాలు లేవని, అభివృద్ధి, సంక్షేమం మాత్రమే ఉందని పేర్కొన్నారు. ఈ ఐదేళ్లు కాదు.. వచ్చే ఐదేళ్లూ కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందన్నారు. కేంద్రంలోనూ రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

**కాంగ్రెసకు కార్యకర్తలే బలం..**

కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన ఘనత టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికే దక్కుతుందని మహేశ్‌గౌడ్ కొనియాడారు. కాంగ్రెసలో కార్యకర్తలకు పూర్తి స్థాయి స్వేచ్ఛ ఉంటుందని, ముఖ్యమంత్రిని సైతం నేరుగా కలిసే అవకాశం ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ తన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు కూడా సమయం ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెసకు కార్యకర్తలే ప్రధాన బలం, బలగం అని పునరుద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించే బాధ్యత పార్టీ తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే పలు కార్పొరేషన్ పదవులు భర్తీ చేశామని, జనవరిలోగా మిగతావీ భర్తీ చేస్తామని ప్రకటించారు. సమావేశంలో మంత్రి దామోదర, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులు ఆపండి..

**వికారాబాద్/కంది/పరిగి/బొంరాసపేట్, నవంబరు 18:**

లగచర్ల ఘటనలో పోలీసులు వ్యవహరించిన తీరుపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాట్రోత్ హుస్సేన్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దోషుల్ని వదిలేసి, నిర్దోషులను అరెస్ట్ చేశారని మండిపడ్డారు. గ్రామంలోని అమాయకులపై పోలీసులు ఇష్టారీతిలో దాడి చేసినట్లు విచారణలో తెలిసిందన్నారు. అక్కడ ఉండాలంటేనే ప్రజలు జంకుతున్నారని తెలిపారు. లగచర్ల ఘటనలో బాధిత గిరిజన, రైతు కుటుంబాలను పరామర్శించి.. అధికారులపై దాడికి దారి తీసిన పరిస్థితుల గురించి తెలుసుకునేందుకు ఆయన కమిషన్ డైరెక్టర్ పీకే రెడ్డితో కలిసి సోమవారం దుద్యాల మండలంలో పర్యటించారు. రోటిబండ తండా, లగచర్ల గ్రామాల్లో బాధిత రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సంగారెడ్డి సెంట్రల్ జైల్లో ఉన్న బాధితులను పరామర్శించారు.ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ.. లగచర్ల ఘటనలో అరెస్టులను ఆపేయాలని జిల్లా ఎస్పీకి సూచించారు. దాడి తర్వాత లగచర్ల, రోటిబండ తండాలో పోలీసుల తీరు గిరిజనులను తీవ్ర భయాందోళనల్లోకి నెట్టేసిందన్నారు. లగచర్ల ఘటనపై తమకు పది రోజుల్లో సమగ్ర నివేదిక అందజేయాలని సీఎస్, డీజీపీలను కోరామని, తమకు నివేదిక అందే వరకు ఎవరిపైనా చర్యలు తీసుకోవద్దని అధికారులకు స్పష్టం చేశారు. కమిషన్ ఆదేశాలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని, సస్పెండ్ చేయిస్తామని హెచ్చరించారు. కమిషన్‌కు చెప్పకుండా ఏమీ చేయొద్దన్నారు. గ్రామాలు, తండాల్లో పోలీసు పికెటింగ్‌లను తొలగించాలని చెప్పారు. ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసే పరిశ్రమలపై ప్రజల్లో గందరగోళం నెలకొందని, దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సూచించారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అయితే అమాయక గిరిజనులు నష్టపోకుండా ప్రభుత్వ చర్యలు ఉండాలని చెప్పారు.

**ఆడ, మగ అనే తేడా లేకుండా..**

దాడి ఘటన జరిగిన రోజు అర్ధరాత్రి పోలీసులు కరెంట్ తీసేసి ఇళ్లలోకి వచ్చి ఆడ, మగ, పెద్ద, చిన్న అనే తేడా లేకుండా కుళ్ల బొడిచారని పలువురు గిరిజన మహిళలు హుస్సేన్ ఎదుట వాపోయారు. మహిళలు, యువతుల పట్ల పోలీసులు అసభ్యంగా వ్యవహరించారన్నారు. అధికారులపై దాడి అనుకోకుండా జరిగిందని, లొల్లి చేసింది కొందరైతే అన్యాయంగా వేరే వారిని కొట్టి జైలుకు పంపించారని ఆరోపించారు. అధికారులపై జరిగిన దాడికి, తమకు సంబంధం లేదని చెప్పారు. తనపై దాడి జరగలేదని కలెక్టర్ చె బుతున్నా.. అర్ధరాత్రి 1.30 గంటలకు వచ్చి పోలీసులు తమ ఇళ్ల మీద పడ్డారని వాపోయారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి ఎంత ముఖ్యమో తమకు తమ భూములు అంతే ముఖ్యమని వారు స్పష్టం చేశారు. తమ భూములు ఇచ్చేది లేదని తండా వాసులు స్పష్టం చేశారు. అయితే అధికారులు వస్తే రానివ్వాలని.. మీకు ఇష్టమైతేనే భూములు ఇవ్వాలని, లేకపోతే లేదని హుస్సేన్ చెప్పారు. సరైన బందోబస్తు లేకుండా సమావేశం ఎలా నిర్వహిస్తారని ఎస్పీని ప్రశ్నించారు. మరోసారి రైతులను బెదిరిస్తే బాగోదని హెచ్చరించారు. బాధిత రైతుల ఆవేదనను తాను అర్థం చేసుకున్నానని, ఇంకా ఎవరైనా ఇబ్బంది పెడితే నేరుగా తనకు ఫోన్ చేయాలంటూ స్థానికులకు తన ఫోన్ నంబర్ ఇచ్చారు. స్థానికంగా ఓ పార్టీ కార్యకర్త ఎనిమిది నెలలగా ఆ ప్రాంత ప్రజలను పార్మా కంపెనీ కోసం భూముల ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేసినట్లు తనకు తెలిసిందన్నారు. జైల్లో ఉన్న లగచర్ల బాధితులతో మాట్లాడి వివరాలను రికార్డు చేశానన్నారు. వారికి న్యాయం చేస్తానని చెప్పారు.

**అకారణంగా జైలుకు పంపించారు..**

పంచాయతీ కార్యదర్శిగా పనిచేసే తన భర్త రాఘవేందర్ గొడవ జరిగిన రోజు లగచర్లలో లేకపోయినా.. అతడిని అరెస్టు చేసి జైలుకు పంపించారని, సస్పెండ్ చేశారని అతడి భార్య హుస్సేన్ ఎదుట వాపోయింది. దీంతో సంబంధం లేని వ్యక్తిని అరెస్టు చేసి, జైల్లో పెడితే ఎలా? అని ఆయన ఎస్పీని ప్రశ్నించారు. ఘటనతో సంబంధం లేకున్నా విష్ణువర్ధన్‌రెడ్డి, శివకుమార్, రవి, లక్ష్మయ్యలను అక్రమంగా అరెస్టు చేశారని అక్కడున్న వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కాగా, లగచర్లలో అధికారులపై దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి కోరారు. ఈ మేరకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. లగచర్ల దాడికి సూత్రదారులు వేరే ఉన్నారని తెలిపారు.

# దగా పడుతున్న ధాన్యం రైతు...

### నూతనకల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన.. తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ

ఖమ్మం/తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం నూతనకల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలు రైతు సంఘానికి తెలియజేశారు.

ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఒక్కొక్క బస్తాకు 40 కేజీల చొప్పున దాన్యం కాటా వేయాల్సి ఉండగా 41 కేజీ పైన తూకం వేస్తున్నారు. ధాన్యం ట్రాన్స్పోర్ట్ అయిన తర్వాత మిల్లర్లు తమ సొంత వేబిడ్జిపై తూకం వేసి 41 కేజీ రెండు వందల గ్రాముల చొప్పున లెక్కగట్టి సహకార సంఘం వారు పంపించిన రసీదు పై మిల్లర్లు కొట్టేసి తక్కువ ధాన్యం వచ్చినట్లు రాస్తున్నారు. ఈ విషయాలపై సివిల్ సప్లై అధికారి తో రైతు సంఘం నాయకులు మాట్లాడిన ఫలితంగా సంబంధిత సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సహకార సంఘం అధికారులు పంపించిన రసీదులను కొట్టివేసి రాసిన ఆధారాలు రైతు సంఘం వద్ద ఉన్నాయి గన్ని సంచులు రైతులకు సరిపడా ఉంచుటలేదని వెంటనే గన్ని సంచులను అందుబాటులో ఉంచాలని కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ తో సహా రైతులందరికీ వెంటనే జమ చేయాలని అన్నారు. సంబంధిత అధికారులు సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో రైతులందరినీ సమీకరించి పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల



కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు, కళ్యాణ కృష్ణయ్య, అయినాల రామలింగేశ్వరరావు, దారెల్లి కృష్ణయ్య, నరసింహారావు, కళ్యాణ వీరయ్య, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలను అమలు చేయని మున్సిపల్ కమిషనర్

### అనుమతులకు విరుద్ధంగా కొత్తగూడెం లో నిర్మాణాలు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ప్లకార్డులతో నిరసన

భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ నవంబర్.18/అక్షరం కలెక్టరేట్ న్యూస్: కొత్తగూడెం బస్టాండ్ ఎదురుగా అనుమతులకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలనే డిమాండ్ తో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 30వ వార్డు మధురబస్తీలో జరుగుతున్న అక్రమ నిర్మాణంపై బీఎస్పీ ఆధ్వర్యంలో గత 6 నెలలుగా చేస్తున్న పోరాట క్రమంలో భాగంగా ఇటీవల గౌరవ హైకోర్టు చీఫ్ జస్టిస్ కు లేఖ రాయగా హైకోర్టు చీఫ్ జస్టిస్ అట్టి లేఖను రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ వారికి సిఫార్సు చేయగా వారు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేయగా, కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ ఈనెల 1వ తేదీన బిల్డింగ్ సీజ్ చేయనున్నట్లు నోటీసులు జారీ చేయగా అట్టి నోటీసుపై స్థల యజమాని హైకోర్టులో ఈనెల 5వ తేదీన రిట్ పిటిషన్ నెంబర్ :31033/2024 దాఖలు చేశారని, అట్టి పిటిషన్ పై గౌరవ హైకోర్టు జస్టిస్ కె.లక్ష్మణ్ ఈనెల 7తేదీన ఇచ్చిన తీర్పులో స్థల యజమాని 08-02-2024 న తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను 7రోజుల్లో సీజ్ చేయడం లేదా




కూల్చివేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసినా ....నేటికీ అట్టి ఆదేశాలను అమలు చేయలేదని జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని గౌరవ హైకోర్టు ఆదేశాలను అమలు చేయని మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకొని, అనుమతులకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు జెట్టి ఆనందరావు, వంగా రవిశంకర్, కవిత,దీపిక తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఆర్.. హాస్పిటల్ జన ప్రాచుర్యం పొందాలి..

నగరంలో కొత్త ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎంపీ రఘురాం రెడ్డి..





ఖమ్మం/ తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్)

ఖమ్మం: నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీఆర్ఆర్ ఆర్థో, యాక్సిడె%శీ%ట్ కేర్ హాస్పిటల్ జన%శీ% విశ్వాసాన్ని చూరగొని బాగా ప్రాచుర్యం పొందాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన.. అత్యవసర సేవల విభాగం, ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అందరికీ అందుబాటులో ఉంటూ.. మెరుగైన వైద్య సేవలుఅందిస్తూ.. మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ దంపతులకు, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తోట రామారావు, గోవిందమ్మ దంపతులు, కార్పొరేటర్ శీలంశెట్టి రమ, శీలంశెట్టి వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు మిక్కిలినేని నరేందర్, పలువురు ప్రజాప్రతినిధులు.. తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో వైభవంగా కార్తీక దీపోత్సవం సామూహిక సాంస్కృతిక కార్యక్రమాలు...!

### జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించిన సంగీత నిలయ విద్వాంసుడు కొంటికర్ల రామయ్య శర్మ.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 18 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పుణ్యక్షేత్రం రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం సందర్భంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు తేది: 02-11-2024 శనివారం నుండి తేది: 01-12-2024 ఆదివారం వరకు సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా రాజన్న ఆలయ కళావేదిక ప్రాంగణంలో సంగీత నిలయ విద్వాంసుడు కొంటికర్ల రామయ్య శర్మ జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రాంభించారు, ఈ నేపథ్యంలో శ్రీ రాం బట్టార్ చే హరికథ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రాజన్న ఆలయంలోసామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమంనుసుహాసినీలచే సా? 6:00 గం౹ఎల నుండి రాత్రి? 8:00 గం?ల వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అర్చక దుమాల నాగరాజు శర్మ ,కట్కూరి వెంకటయ్య కేషన్నగారి కృపాల్ మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



## జాలాది పార్థసారథి కి నివాళులర్పించిన.. కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు గుజ్జర్లపూడి చింటూ.




**ఖమ్మం/తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్)**

వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన జూలాది పార్థసారథి (పోలీస్ కానిస్టేబుల్) ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందారు. సోమవారం ఆయన దశదిన కార్యక్రమం రెబ్బవరం గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండలం, మంగాపురం యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జర్లపూడి చింటూ హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

నివాళులర్పించిన వారిలో మంగాపురం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి




**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 18:**

రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, జనగామ జిల్లాగ్రంధాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు లు పిలుపునిచ్చారు, ఎఎస్ఆర్ గార్డెన్ లో సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు నేడు (మంగళవారం) ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా కాళోజి కళాక్షేత్రం ప్రారంభోత్సవం, మామూనూర్ ఎయిర్ పోర్ట్. హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న 'ప్రజా పాలన ప్రజా దినోత్సవాలు ఇందిర మహిళా శక్తి" భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జనగామమార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ భాషామియా, గాదేరమేష్, తోటకూరి రమేష్, నాయకులు నామాల బుచ్చయ్య, అల్లిబిల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

### ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి కలిసిన బండి బాలశౌరి..

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 18( అక్షరంన్యూస్)**



ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డిని తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి బాలశౌరి కలిశారు. సోమవారం తల్లాడ మండల పర్యటనలో భాగంగా ఎంపీని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీకి ఆయన పలు గ్రామ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీర్జామైబు, పాసంగులపాటి లక్ష్మీనారాయణ ఉన్నారు.

## మరి కొయ్యల అవశేషాలను కుళ్లింప చేయడం డికంపోజ్ చేసుకోవాలి శ్రీనాథ్



**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 18(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని కొలన్నురు ఓదెల గ్రామా లలో వరి పంట కోసిన పంట క్షేత్రాలను పరిశీలించిన డివిజన్ ఏ డీ ఏ శ్రీనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతు సోదరులు వరి పంట కోసిన తరువాత వరి కొయ్య లను నిప్పంటించి కాలుస్తున్నారు. దీని వలన, భూమి లో వుండే వ్యవసాయ మిత్ర పురుగులు మరియు సూక్ష్మ జీవులు నశిస్తున్నాయి అన్నారు. కొయ్యలు కాల్చడం వలన భూ కర్బన పదార్థం స్థాయి తగ్గడం తో పాటూ వాతావరణ కాలుష్యం ఏర్పడుతుంది అన్నారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.వరి కోత మెషీన్స్ ద్వారా పంట కోసేటపుడు వరి గంట మొదటికి కోయడం.వరి కోత ల తరువాత వరికొయ్యాలను నీరు పెట్టి కలియదున్ని ఎకారకు 50 కేజీ ల సింగిల్ సూపర్ ఫాస్పేట్ మరియు 10-12 కేజీ ల యూరియా చల్లాడం ద్వారా వరి కొయ్యాలు 20-25 రోజుల్లో పూర్తిగా కుళ్లిపోయి తరువాత పంట కి మంచి పోషకాలు అందిస్తాయి. దీని వలన పంట కి అవసరం అయిన ఎరువుల వాడకం తగ్గి రైతు కి పెట్టుబడి తగ్గుతుంది అని అన్నారు. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఏ ఈ ఓ రాకేష్ సంధ్య రైతు చింతం రాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు


## టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన... టిడిపి జిల్లా నాయకులు



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్)**

తెలుగుదేశం తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది ముఖ్య అతిథులుగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకుడు కనగాల సాంబశివరావు జిల్లా నాయకులు కేతినేని హరీష్, మండల నాయకులు కూచిపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభిమానులు మరియు కార్యకర్తలు తమ పార్టీ సభ్యత్వమును రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. కూచిపూడి వెంకటేశ్వరరావు, మొక్క కృష్ణ అర్జున్, దుగ్గినేని వెంకటేశ్వరరావు , అయినా నరసింహారావు, చల్లా వెంకన్న, పెద్దబ్బాయి బొడ్డు మల్లయ్య, ఎండి బాబు, వెంకటరత్నం కందుల నారాయణ, సరికొండ శ్రీనివాసరాజు, ప్రారంభించారు. రెన్యువల్ చేయించుకునేవారు సరికొండ శ్రీనివాసరాజుని సంప్రదించాలని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ రఘురాంరెడ్డి..



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం రూరల్: ఏదులాపురం సొసైటీ పరిధిలోని కాచిరాజు గూడెం గ్రామపంచాయతీ వాల్యా తండాలో ఇందిరా క్రాంతి పథం (ఐకే పీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి ధాన్యం తేమ శాతాన్ని, కాంటాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కొనుగోళ్లు వేగంగా నిర్వహించాలని అన్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధ బాబు, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు కొండాపురం శ్రీనివాసరావు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు.. తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన వెల్ది గ్రామస్తులు

జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) నవంబర్ 18:

మండలంలోని వెల్ది గ్రామానికి సపాయిగా రెండు దశాబ్దాలకు గా సేవలు అందించి, ఇటివలే మృతి చెందిన కొయ్యడ.అబ్బాసాయిలు కు వెల్ది గ్రామస్తులు 18000/-రూపాయలు ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు

ఈకార్యక్రమంలో దర్శనాల.రవి, కొయ్యడ శివయ్య,కొయ్యడఆంజనేయులు,కొయ్యడవెంకటస్వామి,గజ్జలఅగయ్య, హారచంద్రయ్య , ప్రశాంత్,రాజు,అజయ్,అఖిల్ పాల్గొన్నారు.



# 'చల్లా" మనస్సు చల్లగా...

**ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ....**
**శుభమైనా... అశుభమైనా తనవంతు తోడ్పాటు..**
**59వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కృష్ణ ఔదార్యం..**
**మంత్రి పొంగులేటి స్ఫూర్తితో విస్తృతంగా సేవా కార్యక్రమాలు..**
**కార్పొరేటర్ గా అవకాశం ఇస్తే డివిజన్ ను సుందరంగా తీర్చిదిద్దుతానని హామీ..**



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం :అతని ఇంటి పేరుకు తగ్గట్టుగానే ఆయన మనస్సు కూడా చల్లనైనది. శుభమైనా.... అశుభమైనా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం అతనికి అలవాటు... తన అభిమాన నాయకుడు పొంగులేటే ఆయన సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి.... ఆయన మరెవరో కాదు ఖమ్మం నగరంలోని 59వ డివిజన్ దానవాయిగూడెంకు చెందిన చల్లా కృష్ణ.

కాంగ్రెస్ పార్టీ పై మక్కువ... పొంగులేటి స్ఫూర్తితో...

చిన్నప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ అంటే ఆయనకు మక్కువ ఎక్కువ... గడిచిన ఇరవై ఏళ్లుగా పార్టీ తరుపున జరిగే అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వస్తున్నాడు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అంటే కృష్ణకి ఎనలేని అభిమానం. గతంలో పార్టీలు వేరు అయినప్పటికీ అతనిపై అభిమానాన్ని ప్రదర్శిస్తూనే వచ్చాడు. ప్రస్తుతం పొంగులేటి కూడా కాంగ్రెస్ పార్టీలోనే ఉండటంతో ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతున్నాడు. దానవాయిగూడెం ప్రజలకు అంతా శుభమే జరగాలనే సంకల్పంతో, ప్రజాప్రతినిధి హోదా లేకపోయినప్పటికీ సొంత ఖర్చుతో కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా కొనసాగుతూ తనవంతు సహాయ సహకారాలను అందిస్తున్నాడు.

– లిశుభమైనా... అశుభమైనా తోడ్పాటు...లి

గడిచిన రెండేళ్లుగా 59వ డివిజన్ కు చెందిన పేద ప్రజల ఇళ్లల్లో జరిగే ఏ శుభమైనా... అశుభమైనా అతని తోడ్పాటు ఉండాల్సిదే... చిన్నప్పటి నుంచి అక్కడే పుట్టి పెరిగిన కృష్ణకు స్థానిక స్థితిగతులు అంతా తెలుసు. ఎవరైనా ఫలానా శుభకార్యక్రమం జరుపుతున్నాం రండి అన్న అని ఆహ్వానిస్తే చాలు. వారి ఇంటికి వెళ్లి అతిథ్యం స్వీకరించడంతో పాటు వారికి ఎంతో కొంత తోడ్పాటు అందించడం ఆయన అలవాటు చేసుకున్నాడు. అనారోగ్యంతో బాధపడే వారిని పరామర్శించి ఆసుపత్రిలో చూపించుకోమని వైద్యం కోసం ఖర్చులకు, చనిపోయిన మృతుల కుటుంబాలను ఓదార్చి దశదిన ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయంతో పాటు బియ్యం ఇతర నిత్యావసరాలను సాయంగా అందించడం లాంటి సేవా కార్యక్రమాలను చేస్తూ వస్తున్నాడు. ఇతర సమస్యలతో బాధపడే వారిని అక్కున చేర్చుకుని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాడు.

వరదల్లోనూ సాయం....

గత రెండు నెలల క్రితం కురిసిన వర్షాలకు దానవాయిగూడెం కూడా అతలాకుతలమైంది.
ఈ నేపథ్యంలో డివిజన్ ప్రజల కోసం ప్రత్యేకంగా నాలుగు సెంటర్లను ఏర్పాటు చేసి మూడుపూటల అన్నపానీయాలను అందించాడు. బురదమయంగా మారిన రోడ్లకు తన సొంత ఖర్చుతో మట్టి రోడ్లను వేయించాడు. ఇలా చెప్పుకుంటూ పోతే 59వ డివిజన్ లో గడిచిన రెండేళ్లుగా ఆయన చేస్తున్న సేవలు కోకొల్లలు, ప్రజాప్రతినిధి హెరీదా లేకపోయినప్పటికీ తన సొంత ఖర్చుతో తమను అయిన వారి కంటే ఎక్కువగా చూసుకుంటున్నాడని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.







ప్రారంభోత్సవానికి సిద్ధంగా రామాలయం,
ముత్యాలమ్మ ఆలయాలు...

స్థానికంగా దేవాలయాలు ఉండాలనే సద్దుదేశ్యంతో ప్రత్యేక చొరవ తీసుకుని ఆలయ కమిటీలను ఏర్పాటు చేసి రామాలయం, ముత్యాలమ్మ ఆలయాలను నిర్మిస్తున్నాడు. సుమారు రూ.30లక్షలకు పైగా ఆలయ నిర్మాణాలకు ఖర్చవుతుండగా అందులో సగానికి పైగా ఇతనే ఖర్చు పెట్టి ఆ ఆలయాలను నిర్మిస్తుండటం విశేషం. ప్రస్తుతం ఇవి ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్నాయి. వీటితో పాటు డివిజన్ లో జరుపుకునే వినాయక చవితి, దసరా, బతుకమ్మ ఉత్సవాలకు విరాళాలు ఇచ్చి వాటిని ప్రోత్సహించడం ఇతని ఆనవాయితీ.

కార్పొరేటర్ గా గెలిపిస్తే సుందరంగా తీర్చిదిద్దుతా....
చల్లా కృష్ణ, 59వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

నాకు మంత్రి పొంగులేటి శీనన్న స్ఫూర్తి... ఆయన స్ఫూర్తితోనే గత రెండేళ్లుగా డివిజన్ లో విస్తృత సేవా కార్యక్రమాలను చేస్తూ వస్తున్నాను. ఇక్కడి ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలన్నదే నా కోరిక. వారి కోసం ఎన్ని సేవా కార్యక్రమాలు చేయడానికైనా నేను సిద్ధం. రాబోవు కార్పొరేషన్ ఎన్నికల్లో నాకు కార్పొరేటర్ గా పోటీ చేసే అవకాశం ఇస్తే గెలిచి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తాను. ఖమ్మం నగరంలో అన్ని డివిజన్లలో కెల్లా దానవాయిగూడెంను అత్యంత సుందరంగా ఉంచాలన్నదే నా తపన.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి...

**అప్పుడే నేటి బాలలు.. రేపటి శాస్త్రవేత్తలవుతారు**
**పిలుపునిచ్చిన ...ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**
**అన్నపురెడ్డిపల్లి లో 52వ జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శనను**
**ప్రారంభించిన... పార్లమెంట్ సభ్యులు**
**748 ఎగ్జిబిట్ల ఏర్పాటు పట్ల హర్షం..**









ఖమ్మం/తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్)

అన్నపురెడ్డిపల్లి: మారుతున్న కాలానికి అనుగుణంగా మూఢనమ్మకాలు వీడి.. శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం అన్నపురెడ్డిపల్లి లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన 52వ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి.. పలువురు అధికారులతో కలిసి విద్యార్థులు ఏర్పాటుచేసిన ప్రయోగాలతో కూడిన స్టాళ్లను పరిశీలించారు. సేంద్రీయ సాగు, కోళ్ల పెంపకం, ఇంధన, విద్యుత్ పొదుపు.. సాగునీటి వనరుల వినియోగం.. తదితర అంశాలపై విద్యార్థులు వివరిస్తుండగా.. ఎంపీ ఆసక్తిగా విని వారిని అభినందించారు. అనంతరం విక్రమ్ సారాభాయ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఎంపీ రఘురాంరెడ్డి ప్రసంగించారు. సైన్స్ ప్రాధాన్యం మరింతగా పెరిగిందని.. అందరూ శాస్త్ర పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు. వ్యవసాయంలో డ్రోన్లను వినియోగిస్తున్నారని, రోబోటిక్ సర్జరీలు చేసే స్థాయికి ఎదిగామని తెలిపారు. సైన్స్ పై మక్కువ పెంచుకునేలా.. పిల్లల మనసులో ఇప్పటినుంచే బీజం వేయాలని.. భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా మార్చేలా తీర్చిదిద్దుతామని పిలుపునిచ్చారు. విద్యార్థుల ఆసక్తి, ఉపాధ్యాయుల కృషితో 748 ఎగ్జిబిట్లు రావడం హర్షనీయమని అన్నారు.

ఎమ్మెల్యే కృషి అభినందనీయం..

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక శ్రద్ధతో.. అందరినీ సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారని ఎంపీ రఘురాంరెడ్డి అన్నారు. సందర్భంగా ఎమ్మెల్యేను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో. సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ స్వరూపారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటాచారి, జిల్లా సైన్స్ అధికారి ఎస్.చలపతిరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగ సీతారాములు, ఆళ్ల మురళి, కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు 20 నుంచి హౌసింగ్ సొసైటీ సభ్యత్వాలు.

సొసైటీ పూర్తిస్థాయి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక ...

**ఉపాధ్యక్షులుగా మైసా పాపారావు, కార్యదర్శిగా బొల్లం శ్రీనివాస్, కోశాధికారిగా వెన్నబొయిన సాంబశివరావు**









**ఖమ్మం /తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: ఇండ్ల స్థలాలకోసం దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు హౌసింగ్ సొసైటీ సభ్యత్వం ఇవ్వనున్నట్టు స్తంభాద్రి జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు కనకం సైదులు తెలిపారు. స్తంభాద్రి జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ సర్వసభ్య సమావేశం సోమవారం జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ లో సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు మాట్లాడుతూ... జర్నలిస్టులకు నవంబర్ 20వ తేదీ నుండి సీనియార్టీ ప్రాధాన్యత క్రమంలో హౌసింగ్ సొసైటీ సభ్యత్వాన్ని ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

ఖమ్మం జర్నలిస్ట్ సోదరులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇంటిస్థలం కల నెరవేర్చేందుకు స్తంభాద్రి జర్నలిస్టు సొసైటీ మరో అడుగు ముందుకు వేసిందన్నారు. గత కొంత కాలంగా సొసైటీలో ఖాళీగా ఉన్న పదవులను ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

**జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ నూతన కమిటీ ..**

సొసైటీ ఉపాధ్యక్షులుగా మైసా పాపారావు, కార్యదర్శిగా బొల్లం శ్రీనివాస్, కోశాధికారిగా వెన్నబోయిన సాంబశివరావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో సొసైటీ పూర్తిస్థాయి కార్యవర్గం కొలువు తీరిందన్నారు. ఇప్పటికే స్వీకరించిన దరఖాస్తులను సీనియారిటీ ప్రాధాన్యత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు సముచితస్థానం కల్పిస్తూ తక్షణం స్క్రూటినీ ప్రక్రియను చేపట్టాలని సొసైటీ తీర్మానించిందన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన సొసైటీ సభ్యులకు అధికారుల ఆమోదముద్ర లభించిన వెంటనే ప్రభుత్వం నుంచి భూమి స్వాధీనంతో పాటు అవసరమైన డబ్బు జమా ప్రక్రియను అతిత్వరలోనే చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి సొసైటీ డైరెక్టర్లు ఏనుగు వెంకటేశ్వరరావు, సయ్యద్ ఖదీర్, బొల్లం శ్రీనివాస్, మైసా పాపారావు, వెన్నబోయిన సాంబశివరావు, ఆలస్యం అప్పారావు, పీవీ సత్యనారాయణ, బత్తుల వాసు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ కృష్ణా నగర్ లో గుడి నిర్మాణం ఎవరికి ఇబ్బంది లేకుండా జరగాలి...

జ్యోతి నగర్ నవంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ కృష్ణా నగర్ గుడి నిర్మాణంపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఇందారం శ్రీనివాస్, కోట సారయ్య మాట్లాడుతూ గుడి నిర్మాణం చేస్తే తమ ఇళ్లపై గుడి నీడ పడుతుందని, తమ భూములకు ధర లేకుండా చేయాలనే కుట్రతోనే ముందున్న ఎలక్షన్స్ ను దృష్టిలో పెట్టుకొని గుడి నిర్మాణం తెరపైకి తెచ్చారని ఆరోపించారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు .తాము తక్కువ జాతికి చెందిన వడ్డెర కులం కావడంతోనే సాగర్ రావు, అభిషేక్ రావు లు తమపై దౌర్జన్యానికి పాల్పడ్డాడని, తమపై దౌర్జన్యానికి పాల్పడడమే కాకుండా అది భరించలేక తనపై తానే పెట్రోల్ పోసుకుంటే తనపై హత్యానేరం మోపాలని ఒత్తిడి తెస్తున్నారని ఇందారం శ్రీనివాస్ తెలిపారు. గుడి నిర్మాణంకు తాము అడ్డంకి కాదని, ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరినందుకే తమపై గడ్డపారతో దాడికి యత్నించారని, వారితో తమకు ప్రాణభయం ఉందని తెలిపారు. రాజకీయాలతో సంబంధంలేని మమ్మల్ని అనవసరంగా రాజకీయాల్లోకి లాగుతున్నారని వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలో కోట శ్రీవిద్య,కోట రాజమ్మ,రమేష్,కోట హేమలత తదితరులు పాల్గొన్నారు..

# భూనిర్వాసితులకు న్యాయం జరిగాక ప్రజాభిప్రాయ. సేకరణ చేయండి

**జ్యోతి నగర్ నవంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ భూ నిర్వాసిత మరియు ప్రభావిత ప్రాంతమైన మల్కాపూర్ నార్రశాలపల్లి గ్రామాల భూ నిర్వాసిత కుటుంబాలకు పూర్తి స్థాయిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కారం చేసిన తర్వాత 800%శ%3 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ కు ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి. కాంగ్రెస్ పార్టీ నేత ఏం ఏ రహీం వినతి పత్రం సమర్పించారు.

## తాటి చెట్టు నుండి పడి మృతి చెందిన కల్లు గీత కార్మికుడు

**రంగారెడ్డి నవంబర్ 18 (అక్షరం న్యూస్)**

తాటి చెట్టు నుండి పడి గీత కార్మికుడు మృతి చెందిన కేసు పోలీస్ స్టేషన్ పరిధిలోని బాచారం గ్రామంలో నివేదించబడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం నాడు 11:00 గంటలకు ఒక అబ్బగోని శంకరయ్య గౌడ్ స/ఓ రామయ్య, వయస్సు 60 సంవత్సరాలు, కులం గౌడ్స్, ఓ సి సి టాడీ టోపర్, బాచారం గ్రామం, అబ్దుల్లాపూర్మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా కల్లు కొట్టడానికి వెళ్ళాడు. అతని విలేజ్ అవుట్ స్కర్ట్స్ వద్ద. అదే సమయంలో అతని కుటుంబ సభ్యులు కూడా హైదరాబాద్ వెళ్లారు. ఆ తర్వాత ఈరోజు సాయంత్రం ఆయన కుటుంబసభ్యులు హైదరాబాద్ నుంచి బాచారం గ్రామంలోని వారి ఇంటికి వచ్చి చూడగా అబ్బగోని శంకరయ్య గౌడ్ రామయ్య ఆచూకీ లభించలేదు. వెంటనే అతడికి ఫోన్ చేసేందుకు ప్రయత్నించినా అతను స్పందించడం లేదు. అప్పుడు అతని కుటుంబ సభ్యులు మరియు బంధువులు అతనిని వారి గ్రామంలోని స్కర్టలలో వెతికారు. ఎట్టకేలకు సాయంత్రం 5 గంటల సమయంలో అబ్బగోని శంకరయ్య గౌడ్ చాకలిబండ, బాచారం గ్రామం ఔట్ స్కర్ట్స్ వద్ద ఉన్న తాటిచెట్టు కింద గుర్తించి తీవ్ర రక్తగాయాలతో మృతి చెందాడు. ఇంకా అతని కుటుంబ సభ్యులు నుండి కందిపప్పును
పైకెత్తుతుండగా, మృతుడు టోడీ నుండి పడిపోయాడని మరియు అతని తలపై మరియు ఇతర భాగాలపై తీవ్ర గాయాలు తగిలి అక్కడికక్కడే మరణించాడని తెలిపారు. ఇదే విషయాన్ని 100 డయల్‌కు పైగా పీఎస్‌కు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కుటుంబసభ్యుల సమక్షంలో పీఎంఈ కోసం ఓజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేస్తున్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- బోగస్ ప్రచారం నమ్మకండి
- ఇదిగో సన్న వడ్డీలకు క్వింటాలుకు రూ.500 బోనస్.
- రైతుల ఖాతాల్లో డబ్బులు
- ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- రైతులు సెంటర్లలో రషీదులు తీసుకొని వెళ్ళండి.
- కటింగ్ లేకుండా ప్రతి గింజకు మద్దతు ధర చెల్లిస్తాం

-ఎమ్మెల్యే విజయరమణా రావు





**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 18 అక్షరం న్యూస్**

మొదటినుంచి రైతుల సంక్షేమ ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. రైతు రుణమాఫీ పై సన్నాలకు 500 రూపాయల బోనస్ పై విపక్షాలు చేస్తున్న బోగస్ ప్రచారాన్ని రైతులు నమ్మదని ఆయన సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికీ సన్న వడ్లు విక్రయించిన రైతులకు 500 రూపాయల బోనస్ రూపంలో పడిందని ఆయన తెలిపారు. ఐదు ఐదు క్వింటాళ్ల వరకే సన్న వరి ధాన్యానికి 500 రూపాయలు బోన్స్ వస్తుందని మిగతా వారికి అది వర్తించదని కొంతమంది చేస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని కూడా ఎవరు నమ్మదని వెయ్యి క్వింటాళ్ల వరి ధాన్యం పండించిన రైతులకు కూడా 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ఇచ్చి తీరుతుందని ఆయన స్పష్టం చేశారు. పెద్దపల్లి మండలం,రాంపెల్లి గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు సెంటర్ను సోమవారం రోజున స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సన్న వడ్లు సాగు చేసుకున్న రైతులకు క్వింటాలుకు 500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వానకాల పంటకు రైతులకు క్వింటాలకు 500 బోనస్ రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. రైతుల ఖాతాలో బోనస్ పడుతున్న కూడా ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. రైతుల ఖాతాలో బోనస్ పడడం ప్రారంభమైందని రైతులెవరు అదేర్య పడవద్దని సన్నవడ్లు సాగు చేసుకున్న ప్రతి ఒక్కరికి బోనస్ అందుతుందన్నారు.

రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు.రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అలాగే ఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత తనది అన్నారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. నాణ్యమైన నిర్ణీత మ్యాచరు 17 తో కూడిన వడ్లను తీసుకువచ్చే బాధ్యత రైతులదని అన్నారు. సెంటర్లలో వడ్లను కాంట వేసిన అనంతరం రైతులు రసీదులు కొంది నిరంధిగా వెళ్లవచ్చని పేర్కొన్నారు. సెంటర్ల ఇన్చార్జిలు ఏలాంటి తేడాలు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది చేసేది లేదని స్పష్టం చేశారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల వడ్ల కటింగ్ లకు స్థానం లేకుండా చేశామని చెప్పారు. ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నంతకాలం ఇదే పద్ధతిని కొనసాగిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మాదిరెడ్డి నర్సింహా రెడ్డి, పెద్దపల్లి వ్యవసాయ సహకార సంఘం ముఖ్య కార్యనిర్వాణాధికారి మెట్టు మదన్మోహన్, నాయకులు సంపత్ రావు,మాజీ సర్పంచ్ కనపర్తి ప్రభాకర్ రావు,గన్నమానేని తిరుపతి రావు, రమేష్ , సతీష్,మరియు మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు మరియు అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా వరి ధాన్యం కొనుగోలు

### ... ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం
### .... పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి
### ... హనుమంతుని పేట ధాన్యం కొనుగోలు కేంద్రం సుదర్శన

**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 18 అక్షరం న్యూస్**





పెద్దపల్లి జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నేతృత్వంలో కేంద్రాలను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ సమస్యలు ఉంటే తక్షణం పరిష్కరించే చర్యలు చేపడుతున్నామని పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి తెలిపారు. పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామ శివారులో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొలుమూల కేంద్రాన్ని పెద్దపల్లి వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మాదిరెడ్డి నరసింహారెడ్డి ముఖ్య కార్యనిర్వాహణ అధికారి మెట్టు మదన్మోహన్ లతో కలిసి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్ లో తూకంలో ఏర్పడ్డ తేడాలపై రైతులు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో వెంటనే సంబంధిత సాంకేతిక నిపుణులు పిలిపించి సమస్యను అప్పటికప్పుడు పరిష్కరించారు. బాట్లతో తూకం వేసి తేడా లేకుండా సరైన విధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కిందిస్థాయి సిబ్బందిని ఆదేశించారు. రైతులు ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు తూకం వేసే ముందు ప్రతిరోజు బాట్లతో సరిచూసుకున్న తర్వాతే కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్య తలెత్తిన తమ దృష్టికి తీసుకువస్తే అప్పటకప్పుడు పరిష్కార మార్గం చూపుతామని ఆయన స్పష్టం చేశారు. 17 శాతం మాచరింగ్ ఉన్న వరి ధాన్యాన్ని మాత్రమే తూకం వేసి లారీల ద్వారా కేటాయించిన మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎలాంటి సమస్య తలెత్తకుండా సహకార సంఘం చైర్మన్ నరసింహారెడ్డి తగిన శ్రద్ధ తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు. కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత సిబ్బంది డాటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలని వారు చేసే ప్రక్రియ ద్వారానే రైతుల ఖాతాల్లో డబ్బు జమ అవుతుందని ఆయన తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అందరూ సమన్వయంతో పని చేయడం ద్వారానే విజయవంతం అవుతుందని ఆయన పేర్కొన్నారు

# సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

### ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### లిలిప్రజావాణిలో వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్-18 అక్షరం న్యూస్**

ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పెద్దపల్లి మండలం పెద్ద కల్వల గ్రామానికి చెందిన అర్నకొండ నర్సయ్య తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన ఎం.శ్రీకాంత్ తన తండ్రి రామయ్యా కు అనారోగ్యం ఉంటే తన ఊరిలోని డాక్టర్ కు చూపిస్తే ఇంజక్షన్ చేయడం వల్ల కాలు స్పర్శ, నడక కోల్పోయారని, కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేస్తే 26 వేల ఖర్చు జరిగిందని, ఆర్.ఎం.పి డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగిరి మండలం, కల్వచర్ల గ్రామానికి చెందిన కుర్రొళ్ళ వాడ వీధి సభ్యులు కుర్రొళ్ళ వాడ సందులో తాత ముత్తాతల నుంచి ఉన్న దారిని సదానందం అనే వ్యక్తి మూసివేస్తూ అడ్డంగా గోడ కడుతున్నాడని, దీనివల్ల దాదాపు 15 కుటుంబాలకు దారి ఉండదని, దీనిని నివారించేలా చూడాలని కోరుతూ దాకా వస్తే చేసుకోగా రామగిరి తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో
# పోలీసు రాజ్యం నడుస్తుంది

### బి.ఆర్.ఎస్ ప్రజాప్రతినిధులమీద నాయకులపై కక్షసాధింపు చర్యలు ఖండిస్తున్నాం
### మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్




**జ్యోతి నగర్ నవంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం పోలీస్ మయం అయ్యింది.... ప్రభుత్వం ఏమి చెబితే పోలీసులు అదే చేస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నడూ చూడని పాలన కాంగ్రెస్ పాలిస్తుందని రాష్ట్రం లో దౌర్జన్యం దమనకాండ కొనసాగుతుందనిమాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ అన్నారు.సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టి.బి.జి.కె.ఎస్ కార్యాలయం లో మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందనిపోలీసులే ప్రభుత్వం అన్నట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. న్యాయాన్ని రక్షించాల్సిన పోలీసులు అన్యాయం వైపు నిలుస్తున్నారన్నారు.రామగుండంలో నలుగురు మహిళా కార్పోరేటర్ల పై పోలీసు ఉన్నతాధికారి అసభ్య పదజాలంతో మాట్లాడడం దారుణమన్నారు.కృష్ణ నగర్ లో డిప్యూటీ మేయర్ పై పెట్రోల్ పోసిన వ్యక్తి పై పోలీసులు కేసు నమోదు చేయలేదని ఫిర్యాదు చేసిన వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా అనే అనుమానాలు వస్తున్నాయన్నారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని తిలక్ నగర్ , లక్ష్మి నగర్, చౌరస్తాలో నిరు పేదల కట్టడాలు అక్రమంగా కూల్చివేశారు. వారి ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా వారి జీవితాలను రోడ్డు పై పడేశారన్నారు. సింగరేణి, మున్సిపల్ అధికారులు ఈ కుల్చివేతలు ఎందుకు చేస్తున్నారో ఎవ్వరి కోసం నూతన కాంప్లెక్స్ నిర్మాణాలు చేస్తురో సమాధానం చెప్పాలన్నారు.బీ ఆర్ ఎస్ కార్పొరేటర్ అనే ఒకే ఒక్క కారణంతో సిరి ఫంక్షన్ హాల్ కూల్చివేశారని హైకోర్టు నుండి స్టే ఆర్డర్ వున్న కుట్రపూరితంగా కూల్చివేశారన్నారు. పోలీసులు నిస్పాక్షపాతంగా వ్యవరించాలి.పోలీసులు పాలకుల అదేశాలను అమలు చెస్తాం అన్న తీరు బాగలేదని రామగుండం లో దౌర్జన్యఖండ నడుస్తుందన్నారు.ఈ విలేఖరుల సమావేశం లో రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణీ కుమ్మరి శ్రీనివాస్ రమణారెడ్డి కవిత సరోజిని నాయకులు నడిపెల్లి అభిషేక్ రావు మేతుకు దేవరాజు నూతి తిరుపతి పిల్లి రమేష్ బుర్ర శంకర్ గౌడ్ సట్టు శ్రీనివాస్ తోకల రమేష్ జడ్సన్ అడ్లూరి రాములు ఇరుగురాళ్ల శ్రావన్ కర్రీ ఓదేలు కొడి రామకృష్ణ ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఐడెంటి కోసం అవస్థలు పడుతున్న నడిపెల్లి అభిషేక్ రావు...

### గుడి వివాదంతో ఎమ్మెల్యేకు సంబంధం లేదు... మడిపల్లి మల్లేష్

**జ్యోతి నగర్ నవంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం అసెంబ్లీ ఎన్నికల తర్వాత అదృశ్యమైనా అభిషేక్ రావు నాలుగోవ డివిజన్ అభివృద్ధి పనుల్లో ఇప్పటివరకు ఎక్కడ కాన రాలేదని నాలుగో డివిజన్ లో తన ఉనికి కోలిపోతున్న ఫ్రిస్టేషన్లో ఐడెంటి కోసం మతాలను రెచ్చగొడుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న అభిషేక్ రావు ని పద్ధతి మార్చుకో అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి మల్లేష్ అన్నారు. నియోజకవర్గం ను అభివృద్ధి పథంలో ముందు నడిపిస్తున్న రాజ్ ఠాకుర్ మిద అనవసరమైన ఆరోపణలు చేస్తూ నాలుగోవ డివిజన్ లో ని యొక్క ఐడెంటి కోసం తాపత్రయపడుతున్నావని ప్రజలకు చాలా క్లారిటీగా అర్థమవుతుంది అని చెప్పారు. మీరు గుడి కట్టుకుంటే ఎమ్మెల్యే ఎందుకు వద్దంటాడు కాంగ్రెస్ పార్టీ ఎందుకు వద్దు అంటుంది.మీరు నిర్మిస్తున్నా గుడి విషయంలో,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి ఏమైనా సంబంధం ఉందా? అనవసరమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న అభిషేక్ రావు కు ఈ సందర్భంగా ఒక మాట కు సమాధానం చెప్పాలని అన్నారు.10 సంవత్సరాల నుండి గుడి నిర్మాణం చేయాలన్నా ఆలోచన రాలేదా ఇప్పుడు గుర్తుకు వచ్చిందా కార్పొరేషన్ ఎలక్షన్ సమీపిస్తున్న వేళ గుడి మీద, దేవుని మీద భక్తి కలిగిందా? అసెంబ్లీ ఎలక్షన్స్ సమయంలో ఎన్టీపీసీ లోని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను బైండోవర్ పేరుతో ఎంత అరాచకం చేసివో గుర్తు చేసుకో ఎమ్మెల్యే మీద వారి కుటుంబ సభ్యుల మీద.పార్టీ కార్యకర్తల మీద అసభ్య పదాలతో సోషల్ మీడియాలో పోస్టు లు పెట్టించి విష ప్రచారం చేసి కాంగ్రెస్ కుటుంబాన్ని మానసికంగా ఇబ్బందులు పెట్టిన కూడా మివిష ప్రచారాన్ని ప్రజలు గమనించి అఖండ విజయాన్ని అందించిన ప్రజల రుణం తీసుకోవడం కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఎమ్మెల్యే గురించి అసత్య ప్రచారాలు మానుకోవాలని మల్లేష్ అన్నారు. రాజ్ ఠాకూర్ గారు ఎమ్మెల్యేగా గెలిచినాక మిమ్మల్ని కనీసం ఒక మాట కూడా అనకుండా మమ్మల్ని కట్టాడి చేసాడు ,రాజ్ ఠాకూర్ గెలిస్తే రౌడీయిజం పెరుగుతుంది అని దుష్ప్రచారం చేశారు కదా మీరు ఇలాగే అభివృద్ధికి ఆటంకం కలిగిస్తే మీరు కలగన్న రౌడీయిజం చూపియాల్సి వస్తుంది రామగుండం అభివృద్ధి కోసం 24/7 పని చేస్తున్న ఎమ్మెల్యే గారిపై అనవసరమైన బద్నాంలు బట్ట కాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్న అభిషేక రావు కు ఈ సందర్భంగా నేను హెచ్చరిక చేస్తున్నాను మేము రాబోయే ఎలక్షన్ లో పోటీ చేసి మా నాయకులు గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారి అభివృద్ధి పాలనలో మేము కూడా భాగస్వామ్యం అవుదామని చాలా ఓపిగ్గా ఉంటున్నాము దయచేసి అనవసరంగా రెచ్చగొట్టి మమ్మల్ని ఇబ్బంది పెట్టకండి మీరు ఇబ్బంది పడకండి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్ హెచ్చరించారు.

## మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి..ఛలో హైదరాబాద్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, నవంబర్ 18 అక్షరం న్యూస్:**
డిసెంబర్ 1న ఆదివారం హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో తలపెట్టిన మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ నల్లాల కనకరాజు, గీసా రాజు, మాదాసు చంద్రు, కాసార్ల సాంబశివరావు, దాసరి రాజన్న, మహేందర్,అనిల్ పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్ లకు ఉచిత లైఫ్ సర్టిఫికెట్‌లు బ్యాంకులో ఆన్లైన్ ద్వారా జరిగే మోసాలకు అవగాహన సదస్సు




**జ్యోతి నగర్ నవంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
గోదావరిఖని గాంధీనగర్ లోని సీనియర్ సిటిజన్స్ సోషల్ సర్వీస్ కార్యాలయంలో సోమవారం వయోవృద్ధులైన రిటైర్డ్ ఉద్యోగులకు ఐసిఐసిఐ బ్యాంక్ అధికారులు ఉచిత లైఫ్ సర్టిఫికెట్స్ జారీ చేయడంతో పాటు పెన్షనలకు బ్యాంకులో ఆన్లైన్ ద్వారా జరిగే మోసాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారుఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు పిటి స్వామి, ప్రధాన కార్యదర్శి గంట సత్తయ్య, మరియు నాయకులు పి నాగరాజు, కే సత్యనారాయణ రెడ్డి, వి వెంకటేశ్వరరావు, బి భోజరాజు, మోహన్ రావు, కోట కనకయ్య, పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిటి స్వామి, గంట సత్తయ్య, ఐసిఐసిఐ బ్యాంక్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమం నవంబర్ చివరి వరకు కొనసాగుతుందని ఎవరైనా పెన్షనర్స్ ఐసిఐసిఐ బ్యాంక్ ఎన్టిపిసి శాఖకు వెళ్లి సర్టిఫికెట్లు పొందవచ్చని వారు తెలియజేశారు.



## అనారోగ్యంతో వ్యక్తి మృతి

**భద్రాద్రి కోత్తగూడెం జిల్లా/ఇల్లందు/నవంబర్ 18 (అక్షరం న్యూస్)**
ఇల్లందు మండలం లోని మాణిక్యారం గ్రామానికి చెందిన రామటేంకి మల్లయ్య వయస్సు 60 అనారోగ్యం తో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 8 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి

## అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ

**రామగుండం పోలీస్ కమీషనర్ చెక్ పోస్ట్ వద్ద 24/7 పగడ్బందీగా తనిఖీలు**

**అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలి: పోలీస్ కమీషనర్ . శ్రీనివాస్ ఐపిఎస్.,**






**జ్యోతి నగర్ నవంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కోటపల్లి మండలం రాపాన్ పల్లి అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను గత కొద్దీ రోజులుగా ఏర్పాటు చేశారు. ఉన్నత అధికారులు విజిట్ లో భాగంగా సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., తో కలిసి అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి అక్కడ విధుల్లో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) సూచించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...చెక్ పోస్ట్ లో ఇద్దరు ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది ఆయుధాలను కలిగి 24/7 పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి అక్రమంగా డబ్బు, మద్యం, బంగారం, ప్రజలను ప్రలోబాలకు గురి చేసే విలువైన వస్తువులు తరలిస్తుంటే పట్టుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 4 లక్షల విలువ చేసే మద్యం ను పట్టుకోవడం జరిగింది అన్నారు. అదేవిధంగా పక్క రాష్ట్రాల నుండి ధాన్యం రవాణా కాకుండా సివిల్ సప్లై వారు చెక్పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. సంయుక్తంగా మహారాష్ట్ర నుండి ధాన్యం వాహనాలు వస్తే వాటిని తనిఖీ చేసి సివిల్ సప్లై అధికారుల ఆదేశాల మేరకు వాటిని తిరిగి పంపించడం జరిగింది అన్నారు. అనంతరం వాహన తనిఖీల సమయంలో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, వాహనాల తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించండంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సిబ్బందికి సూచించారు.మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సుబ్బారావు, వెంకట కృష్ణ,ఉన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు

# మరి కొంత గడువు పెంచండి...!

## పోలాస నరేందర్ మాజీ అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 18 (అక్షరం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 వ తేది నుండి 26 వ తేది వరకు తెలంగాణ ప్రజల సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల తదితర వివరాలను సేకరించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఈ నెల 6 వ తేది నుండి ప్రారంభించడం జరిగింది.ఇట్టి సమగ్ర ఇంటింటి కుల సర్వే ను ఈ నెల 26 లోపున పూర్తి చేయాలన్న ఉద్దేశ్యం తో గడువును విధించి,సమగ్ర సర్వేను కొనసాగించుండెను.కుటుంబ సమగ్ర సర్వే ప్రశ్నావళిలో సుమారు 75 ప్రశ్నలుండగా,ఇందులో 56 ప్రధాన ప్రశ్నలు ,మిగతావి ఇతర ప్రశ్నలు ఉండడం వలన ప్రశ్నావళిలో చూపిన వాటన్నింటికీ వివరాలను సమగ్రంగా సెకరించుటకు చాల సమయం పట్టు చుండెను.అంతే కాకుండా ఇంటింటా కుటుంబ వివరాలను సేకరించే సంబంధిత అధికారులు ఎప్పుడు, ఏ సమయానికి వస్తారో తెలియక ఇంటి యజమానులు ఉద్యోగరీత్యా,వ్యాపారరిత్యా, వ్యవసాయరిత్యా,మరియు ఇతర పనులు చేసుకొనేవారు ఇంటిలో అందుబాటులో ఉండకపోవడం వంటివి అక్కడక్కడ జరుగుచుండెను.అలాగే సమగ్రసర్వే ప్రశ్నావళిలో తెలిసో,తెలియకనో కొన్ని తప్పులు చోటు చేసుకున్నాయి.ఉదాహరణకు:-సమగ్రసర్వే ప్రశ్నావళిలో కాలం నెంబర్ 75,76,77,78,79, కాలాలలో విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ)కులానికి బదులుగా,విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కుల వృత్తులు అయిన కమ్మరి(ఇనుము), వడ్రంగి(కర్ర), కంచరి (ఇత్తడి), శిల్పి(రాతి), ఆవుసుల(వెండి,బంగారం)వృత్తులకు వ్రాయడం జరిగింది.ఒకే కాలాన్ని ఏర్పాటు చేసి ,అట్టి కాలంలో విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ)అని వ్రాస్తే సరిపోతుండేది.కానీ కులానికి బదులుగా 5 కుల వృత్తలను ,5 కులాలుగా వ్రాయడం జరిగింది.ఇలా వ్రాయడం వలన విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) ల యొక్క సంఖ్యా బలం తగ్గి రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా,ఉదోగపరంగా రిజర్వేషన్లలో తీవ్ర నష్టం జరుగును.కనుక సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే ప్రశ్నావళి పత్రంలో ఇలాంటి పొరపాట్లను సవరించుకుంటూ, పారదర్శకంగా, పటిష్ఠవంతంగా,ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండునట్లు చూచుటకు గాను ఇంటింటా సర్వే చేయు సిబ్బందికి మరింత గడువు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాను.ప్రభుత్వం విధించిన గడువు లోపునవే సర్వే పూర్తి చేయాలన్న ఉద్దేశ్యం సరైంది కాదని అభిప్రాయపడుచున్నాను.కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్వహిస్తున్న సమగ్ర సర్వే ఆశించిన ఫలితాలను సాధించాలని కోరుకుంటున్నాను.ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటా కుటుంబ కులగణ న సర్వే పైన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కుల సంఘాలు రాజకీయాలకు అతీతంగా ఎదురుచూస్తున్నాయి.ఎందుకంటే ఈ సమగ్ర సర్వే వలన బీసీ జనాభా తెలుస్తుందని, రిజర్వేషన్ల శాతం పెరిగి బీసీ లకు ఆర్థికంగా,రాజకీయంగా,సామాజికంగా,విద్య, ఉపాధి పరంగా న్యాయం జరుగుతుందన్న విశ్వాసంతో ఉన్నారు.ఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నా,బీసీల ఓట్లే ప్రధానము.రాష్ట్రంలో,కేంద్రంలో ఏ ఎన్నికలు జరిగినా బీసీ జనాభాకు అనుగుణంగా,బీసీలకు సీట్లు దక్కాలి.కేవలం స్థానిక సంస్థలకే రిజర్వేషన్లు పరిమితం కాకుండా,చట్ట సభల్లో కూడ రిజర్వేషన్లు కల్పించాలని,ఇట్టి విషయాన్ని పార్లమెంట్‌లో చర్చించి ఆమోదం తెలుపాలని,రాజ్యాంగ పరమైన హక్కులను కల్పించి బీసీలను ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను కోరుచున్నాను.అలాగే త్వరలో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టనున్న సమగ్ర జనగణన సర్వేలో, కులగణన సర్వే కూడ చేపట్టాలని భారత ప్రభుత్వాన్ని కోరిన పోలాస నరేందర్.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్...

**- ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు మెరుగు పరచాలి...**

**- ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి...- జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక ,నవంబర్18(అక్షరంన్యూస్):**
కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం పినపాక మండలంలో ఆకస్మికంగా పర్యటించారు .ప్రస్తుత వానాకాలం రైతులు పండించిన ధాన్యం సేకరణ చేయుచున్న ప్రభుత్వ ఏజన్సీ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధాన్యం కొనుగోల్లు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.పినపాక మండలము ఉప్పాక గ్రామములో డిసియంస్ ద్వారా నిర్వహిస్తున్నటువంటి కేంద్రాన్ని తనిఖీ చేసి నాణ్యతా ప్రమాణాలను అనగా తేమ శాతము చూసే యంత్రము తో స్వయంగా ధాన్యాన్ని తన చేతులతో తీసుకుని మిషన్ లో పోసి స్వయంగా తనిఖీ చేశారు. పేడిఅస్క్ రిమూవర్ తో బియ్యాన్ని వేరు చేసి అందులో సరియైన బియ్యపు గింజని పొడవు వెడల్పుని కెర్నర్ కేలిఫర్తో కొలిచి సన్నరకాల పరిధిలోకి వస్తుందా రావటంలేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించారు. రైతులకు అనేక సూచనలు సలహాలు యిచ్చి అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్ణయించినటువంటి కనీస మద్దతు ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వ అదనముగా కల్పిస్తున్నటు వంటి బోనస్ ఐదు వందల రూపాయలను రైతులు సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేశారు. అనంతరంపినపాక గ్రామములో నిర్వహిస్తున్నటువంటి పిఎసియస్ కేంద్రాన్ని పరిశీలించారు. స్థానిక ఏఈఓ లు నాణ్యతా ప్రమాణాలు ముందుగానే రైతుల పొలాల్లోనే పరిశీలించాలాన్నారు. నాణ్యతా ప్రమాణాలు వచ్చిన తర్వాత మాత్రమే కొనుగోలు కేంద్రానికి పంపవలసినదిగా ఏఈఓ లను ఆదేశించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడవలసినదిగా అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం పాడైపోకుండా సరిపోను టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవలసినదిగా ఆదేశించారు. పేడీ క్లీనర్స్ సరిపోను ఉండేట్లు చూడవలసినదిగా ఆదేశించారు. రైతులకు త్రాగునీరు సరఫరా చేవలసినదిగా ఆదేశించారు. టాగింగ్ చేసిన బిల్లులకు మాత్రమే వాహనాలు పంపవలసినదిగా ఆదేశించారు. అలాగే ఎ గ్రేడ్ రకాలకు ప్రత్యేకముగా వాహనాలలో పంపాలని, సన్నాలకు ప్రత్యేకముగా వాహనాలు ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించినారు. సాదారణ రకాలు ప్రత్యేకముగా వాహనాలు ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించినారు. ఈ కార్యక్రమములో జిల్లా సహకార అధికారి కుర్షీద్ అహ్మద్, డి.సి.యం.స్. మేనేజర్, సిబ్బంది, ఎడిఎ బి. తాతారావు , మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ , తహసిల్దార్ అద్దంకి నరేష్ , వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, మండల పంచాయితి అధికారి వెంకటేశ్వరరావు, పి ఏ సి ఎస్ చైర్మన్ ఎం వి ఎస్ ఆర్ ఎస్ వర్మ,ఎ.పి.యం.ఐ.కె.పి జ్యోతి , ఎపివొ.ఇజియస్ వీరభద్ర స్వామి, సెక్రటరీలు, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

### రాజన్న దర్శనానికి వస్తున్న రాష్ట్ర సీఎం,

# మాజీ సర్పంచ్లపై కరుణ చూపాలి...!

**పరమశివుడి సాక్షిగా ప్రమాణం చేసి సర్పంచ్లకు రావలసిన బిల్లులపై హామీ ఇవ్వాలని డిమాండ్.**

**వేములవాడ రాజన్నకు ప్రత్యేక కోడె మొక్కులు చెల్లించిన మాజీ సర్పంచులు.**



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, నవంబర్ - 18 (అక్షరం న్యూస్):**
వేములవాడ రాజన్న దర్శనానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనస్సును మార్చి ఆ దేవదేవుడి మహిమలతో మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసే విధంగా సీఎం చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తూ పరమశివుడికి ఎంతో ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించి తమ నిరసన వ్యక్తం చేశారు. సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో జిల్లా తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ ఆధ్వర్యంలో రాజన్న ఆలయంలో ప్రత్యేక కోడె మొక్కులు చెల్లించారు. అనంతరం జిల్లా జేఏసీ అధ్యక్షులు అక్కనపల్లి కరుణాకర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో దేవుల్లపై ప్రమాణం చేసిన సీఎం రేవంత్ రెడ్డి రాజన్న సాక్షిగా సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై ప్రమాణం చేసి విడుదల చేయాలని లేకుంటే స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా వున్న 254 సర్పంచ్లు గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన రైతు వేదిక, స్మశానవాటిక, డపింగ్ యార్డ్, క్రీడాప్రాంగణము, గ్రామపంచాయితి భవనము, పల్లెప్రకృతి వనము, హైమాక్స్ లైట్స్, మనఊరు మనబడి, గ్రామ అభివృద్ధికి గ్రామ పంచాయితి నిధులతో, ఇలా చెప్పుకుంటుపోతే మరి ఎన్నో అభివృద్ధి పనులు వేసి, అధికారులచే యం.బి. రికార్డు చేసి పెట్టడం జరిగిందన్నారు. దాదాపు 2 సంవత్సరముల కాలములో రాకపోవడంతో సర్పంచ్లకు రావలసిన బిల్లులు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది సర్పంచ్లు గతంతో అత్మహత్యలు చేసుకున్నారని వాపోయారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడి 11 నెలలు గడుస్తున్న సర్పంచ్ల పెండింగ్ బిల్లులు గురించి ప్రభుత్వం స్పందించకపోడం చాలా భాదకరం అన్నారు. ఇప్పటికైన సర్పంచ్లకు రావలసిన పెండింగ్ బిల్లులు, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మనస్సు మార్చాలని సర్పంచ్లపై కరుణచూపెలా స్వామివారి ఆశీస్సులు వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేసి సర్పంచ్ల యొక్క అత్మహత్యలు జరుగకుండ చూడలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బొజ్జం మల్లేశం, కార్యదర్శి గున్నాల లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శి తాడెపు ఎల్లం, వెంకట నరసింహారెడ్డి, చీట్నేని శ్రీనివాసరావు, పిట్ల సతీష్, ముక్క శంకర్ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా తోడేటి శంకర్ గౌడ్.

## మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా అనుముల కళావతి.



**జ్యోతి నగర్ ఎన్టిపి సి నవంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా తోడేటి శంకర్ గౌడ్,మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా అనుముల కళావతి లను నియమిస్తున్నట్లు తెలంగాణ పోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ తెలిపారు.అదేవిధంగా పెద్దపెల్లి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా బొడ్డు రవీందర్, తెలంగాణ ఉద్యమ కారుల పోరం రామగుండం నియోజకవర్గం కన్వీనర్ గా పిడుగు కృష్ణ,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుని గా జక్కుల తిరుపతి లను నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు వారికి నియామకపు పత్రాలను అందజేసినట్లు చీమ శ్రీనివాస్ తెలిపారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు, పోలీస్ కేసులు,జైలు జీవితం, సకలజనుల సమ్మె,వంటావార్పు, నిరసన,ఆమరణ నిరాహార దీక్షలు చేసిన ఉద్యమకారులను గుర్తించి తమను నియమించినందుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేసే ప్రతి పిలుపులో భాగస్వాములమవు తామని,ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని వారన్నారు.

# విజయోత్సవ సభను జయప్రదం చేయండి...

## కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘనపరపు అంజయ్య

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 18.**



విజయోత్సవ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11 నెలల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి గౌ,,శ్రీ,, రేవంత్ రెడ్డి ప్రభుత్వ పరిపాలన విజయవంతం అయిన శుభ సందర్భంగా నవంబర్ 14 నుంచి డిసెంబర్ 7 వరకు విజయోత్సవ సభలు నిర్వహించాలని భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహిళా శక్తి పేరునా హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో మహిళ శక్తి సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి పాల్గొన్న టు తెలిపారు. ఇటు సభకు మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా 11 నెలలోనే ఏవైతే ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగానే గృహ జ్యోతి కింద 200 యూనిట్లు ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ కింద రూ.. 500 రూపాయలకే కావచ్చు, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అదే కాకుండా ఏకకాలంలోనే రైతులకు రుణమాఫీ కింద రూ.. 2 లక్ష రూపాయలు చేసి, ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ, విద్యార్థులకు పెద్దపీట వేస్తూ నిరోద్యోగలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ మెగా %ణుజ% ని నిర్వహించి సుమారుగా 65 వేల ఉద్యోగాలు కల్పించిన నిరుద్యోగ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపారని అన్నారు. ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమల పథకాలతో చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు చూసి ప్రతిపక్ష టిఆర్ఎస్ బిఆర్ఎస్ నాయకులు వింత వింత మాటలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించి 7 లక్షల కోట్లు అప్పు చేసినటువంటి చరిత్ర బిఆర్ఎస్ పార్టీదే , ఏవైతే పథకాలు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టారో అవన్నీ కూడా కాంగ్రెస్ పార్టీ తూచా తప్పకుండా నెరవేర్చుతూ ప్రజలకు నిత్యము అందుబాటులో ఉంటూ, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. నేడు హన్మకొండలో జరగన్న విజయోత్సవ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలోటీపీసీసీ సెల్ కోఆర్డినేటర్ వెంకట నాయక్, టీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింగ్రాల రాందాసు,డిసిసి ఉపాధ్యక్షులు నేరుటి లక్ష్మీనారాయణ,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ రవి,%×ఙబఎ% టౌన్ అధ్యక్షులు,మాందాటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శులు, బొల్లు రాజు, ఆవుల సతీష్, బందారు చిరంజీవి నాయకులు గోనె శ్యామ్ సిరిపురం వీరన్న, మైనార్టీ సెల్, నాయకులు నాజర్, నజీర్, జాకీర్, మియా మహిళ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు విజయలక్ష్మి, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, మహిళలు వినోద సరస్వతి కళావతి, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఎర్రజెండా..

## సిపిఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్.






**ములుగు/నూగూరు వెంకటాపురం/నవంబర్ 18/అక్షరం న్యూస్:-**

పేదల పక్షాన అండగా నిలబడి వారి సమస్య లపై నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమే అని సిపిఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్ గుర్తు చేశారు.మండల కేంద్రంలో సోమవారం సీతారాం ఏచూరి ప్రాంగణంలో వంకా రాములు,వీరవేణి ల అధ్యక్షతన సిపిఐ(ఎం)పార్టీ 9వ మండల మహాసభ నిర్వ హించారు.మహాసభ ప్రారంభానికి ముందు సభా ప్రాంగణంలో పార్టీ జెండాను సీనియర్ నాయ కులు సున్నం నరసింహారావు ఆవిష్కరించారు. అనంతరం ప్రారంభమైన సభలో పార్టీకి సేవ లందించి అమరులైన సున్నం రాజయ్య,గుర్రం వెంకటేశ్వరరావు,గ్యానం సారయ్య,చిట్టెం గురు మల్లయ్య,చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ...కేంద్రం లోని బిజెపి,రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందాయని విమర్శించారు.నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో దేశంలో అప్పులతో పాటుగా ఆకలి,దారిద్ర్యం,పేదరికం,నిరుద్యోగం పెరిగిందన్నారు.ప్రజావ్యతిరేక విధానాల మూలంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్రస్థాయిలో అసంతృప్తి నెలకొంది అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా బయటకు వచ్చిపోరా టాలు చేయడానికి ఎంతో సమయం పట్టదని ఎద్దేవా చేశారు.ఈ నేపథ్యంలో ప్రజా ఉద్యమా లకు,బూర్జువా పార్టీలను నిలదీసేలా రోడ్లమీదకు వచ్చే ప్రజలకు అండగా ఎర్రజెండా నాయకత్వం వహించాలన్నారు.అడవుల నుంచి ఆదివాసు లను దూరం చేయడానికి భద్రాచలం నియోజక వర్గాన్ని చిద్రం చేశారన్నారు.పోలవరం పేరుతో విఆర్ పురం,చింతూరు,కూనవరం,భద్రాచలం లోని కొన్ని పంచాయతీలు ఆంధ్రాలో కలిపారు అన్నారు.ఉద్యమాల ఉదృతి కోసం పార్టీలోకి యువకులను ఆహ్వానించి యువరక్తం నింపా లని కార్య కర్తలకు పిలుపునిచ్చారు.

# ఇష్టారాజ్యంగా అక్రమ ఇసుక డంపులు

### జోరుగా సాగుతున్న ఇసుక రవాణా దందా..!

### నిల్వ ఉంచిన ఇసుక భారీ ధరకు విక్రయం

### కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 18(అక్షరం న్యూస్):**





భీమదేవరపల్లి మండలంలో ఇసుక మాఫియా పెట్రేగి పోతుంది. ఇసుక రవాణా మూడు లారీలు, ఆరు ట్రాక్టర్లుగా యధేచ్చగా కొనసాగు తుంది. ఇసుక దందా చేసేవాళ్ళు శివారు ప్రాంతాల్లో ఏకంగా భారీ మొత్తంలో ఇసుక డంపులను ఏర్పాటు చేస్తున్నారు. అక్రమంగా ఇసుక నిల్వలు ఏర్పాటు చేసి, సందర్భాన్ని బట్టి ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ట్రాక్టర్ ట్రిప్పుకు 6 వేల నుండి 7 వేలు వసూలు చేస్తున్నారు. ఇసుక లోడులతో ట్రాక్టర్లు వెళుతున్న సంబంధిత అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదనే విమర్శలు స్థానికుల నుండి వ్యక్తమవుతున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా బహిరంగంగానే నడుస్తున్న కట్టడి చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ ఇసుక డంపులపై రెవెన్యూ అధికారులను వివరణ కోరగా ఇసుక డంపులకు, రవాణాకు ఎలాంటి అనుమతులు లేవని, అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసిన, ఇసుక నిల్వ ఉంచిన కఠిన చర్యలు తీసుకొని ఇసుక డంపులను సీజ్ చేస్తామని చెప్పారు. ఇసుక డంపులు ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్న ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. అనుమతులు లేకుండా ఇసుక నిల్వలు ఏర్పాటు చేసి, ఇసుకను తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అబివృద్దే నా లక్ష్యం

## 400 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు జీవో విడుదల -ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) నవంబర్ 18:**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అబివృద్దే తన లక్ష్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా 400 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సంబంధించిన జీవోలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయడం పట్ల ఎమ్మెల్యే కడియం శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు, అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి వరాల జల్లు కురిపిస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను ఎమ్మెల్యే కడియం చూపించారు. ప్రధానంగా నియోజకవర్గనికి మంజూరైన దాదాపు 150 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులను డిసెంబర్ నెలలో ముఖ్యమంత్రి చేతుల మీదగా ప్రారంభించుకోబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ గురుకులాలు అన్నింటినీ కలిపి ఒకే చోట సమీకృత సముదాయంగా నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసు కాంప్లెక్స్ ను నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని అన్నారు. అదేవిధంగా ఘనపూర్ మండల కేంద్రానికి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటుకు మంజూరు వచ్చిందని అన్నారు. ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి మంజూరు ఇవ్వడం జరిగిందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నుండి నవాబుపేటకు వెళ్లే కాలువ పనులతో పాటు నష్కల్ నుండి పాలకుర్తికి వెళ్లే కాల్వపనులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని పేర్కొన్నారు, పలు మండలాల్లో 26 కోట్లతో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించబోతున్నట్లు వెల్లడించారు, త్వరలోనే పనులను ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో 300 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలని అన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పాట ప్రజల చైతన్య దీపిక

**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 18.**



పాట ప్రజల చైతన్య దీపిక అని కవి రచయిత కందుల ప్రేమ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం హైస్కూల్ స్థాయి విద్యార్థిని ,విద్యార్థులకు " దేశభక్తి గీతాల "పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సినీగేయ రచయిత, "అమ్మకు దండం పెడతా పుస్తకం "లిరచయిత కవి కందుల ప్రేమ్ కుమార్ , మాట్లాడుతూ పాట ప్రజల చైతన్య దీపికని అన్నారు. పాట పరిధి చిన్నది పవర్ గొప్పది, పాట మాట కన్నా, ఆ మాటకొస్తే తూటా కన్నా, ఇంకా అంటే అణువు కన్నా, ఎక్కువ పెట్టిన ధనస్సు కన్నా, మహాశక్తివంతమైందని అన్నారు.. పాట మల్లెల్ని కాదు మంటల్ని కూడా చిమ్ముతుందని, అది చేతాడంతా వ్యాసమైన, ఉపన్యాసమైన ,"లిమూడు నిమిషాల పాటకు"లి సాటి రాదని తన రాగంతో రస రమ్య లోకాలను సృష్టిస్తుందని అన్నారు. తన లయ లహరిలో ఊయలూపుతుందని. తన భావాన్ని సూటిగా, దాటిగా ,నాటి ఆలోచింపజేస్తుందని ఆచరణకు పురిగొల్పుతుందని పాట పోరాటాల బాటగా మారి అక్రమాలను అడ్డుకొని కోటగా నిలిచిందని,ఉద్యమాల ఊపిరిగా ప్రచారాల మాధ్యమంగా ఎంతగానో ప్రసిద్ధి చెందిందని స్వరాష్ట్ర సాధనలో పాటలే చైతన్య దీపికలై రాష్ట్ర ఆవిర్భావానికి నాంది పలికాయని స్వరాష్ట్రం వచ్చిందంటే పాటే ప్రధాన ఆయుధమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత లైబ్రేరియన్స్ జి విజయేందర్ సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి, అబ్బ గాని భాస్కర్ హిమబిందు, మాధవి బాలాజీ ,విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు సాహితీవేత్తలు పుస్తక ప్రియులు తదితరులు పాల్గొన్నారు.

# సాదుల జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 18.**



సాదుల జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు పేర్కొన్నారు. ముచ్చటగా మూడోసారి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన ఆదర్శ కమ్యూనిస్టు సాధుల శ్రీనివాస్ ను మా, వాకర్స్ ఘన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీ నిబద్ధతగల ఆదర్శ కమ్యూనిస్టుగా సాదుల శ్రీనివాస్ జీవితం ఎంతోమందికిస్ఫూర్తిదాయకమని, మానుకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మా అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం వాకర్స్ సంఘాల ఆధ్వర్యంలో మానుకోట జిల్లా సిపిఎం కార్యదర్శిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైనందున ఘనంగా సన్మానించడం ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా తను నమ్మిన సిద్ధాంతం కోసం అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తున్న సాదుల శ్రీనివాస్ ఎంతోమందికి ఆదర్శనీయమని, పార్టీలకతీతంగా మానవ సంబంధాలను కొనసాగిస్తున్న మంచి స్నేహశీలి అని కమ్యూనిస్టు పార్టీకి మూడవసారి కార్యదర్శిగా ఎన్నిక కావడం అభినందనీయమని అన్నారుఈ కార్యక్రమంలో ఉషోదయ వాకర్స అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందెల మల్లయ్య టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వడ్డేబోయిన శ్రీనివాస్, సుంకర వెంకటేశ్వర్లు కాబరబోయిన శ్రీనివాస్ అవారీ రంగన్న,భాస్కర్,వేణు మార్కండేయులుతదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం)మండల కార్యదర్శిగా గ్యానం వాసు



**ములుగు/నూగూరు వెంకటాపురం/నవంబర్ 18/అక్షరం న్యూస్:-**

సిపిఐ(ఎం)పార్టీ మండల కార్యదర్శిగా గ్యానం శ్రీనివాసును సోమవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ తొమ్మిదవ మండల మహాసభలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యదర్శి తో ఇరవై మూడు మంది మండల కమిటీ సభ్యులు,ఇద్దరు ఆహ్వానితులను ఎన్నుకు న్నారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ..పార్టీ సభ్యులతో కలిసి ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తానని అన్నారు.

అడ్డొస్తే రెవిన్యూ లేదు..
మీడియా లేదు..ఎవరైనా ఒకటే...
కేసులకు భయపడం అంటున్న ఇసుక
కారులు...అధికార పార్టీ మా బలం...
ఎవర్ని లెక్కచేయం...

# నాయకులే"మా" అండ!!!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / బూర్గంపాడు/ నవంబర్-18/ అక్షరం న్యూస్/**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండల వ్యాప్తంగా, అక్రమ ఇసుక రవాణా తోలకాలకు రోజురోజుకీ హద్దు, అదుపు లేకుండా పోతుంది. వారి అక్రమ ఇసుక రవాణాకు ఎవరు అడ్డొచ్చినా సరే, వారు ఎంతటి వారైనా, దేనికైనా మేము రె"ఢీ"అంటున్న అక్రమ ఇసుక రవాణా చేసే వ్యక్తులు. గత మూడు రోజులు క్రితం బూర్గంపాడు తాసిల్దార్ ఆదేశాల మేరకు మండలంలో జరిగే అక్రమ ఇసుక రవాణా కట్టడి చేసే నేపథ్యంలో, సారపాక గోదావరి బ్రిడ్జి కింద నుండి అర్ధరాత్రి సమయంలో పదుల సంఖ్యలో ట్రాక్టర్లు పెట్టి అక్రమ ఇసుక రవాణా చేసే కొందరు వ్యక్తులును పట్టుకునే క్రమంలో డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐ, రెవెన్యూ సిబ్బంది కలిసి సారపాక గోదావరి బ్రిడ్జి కిందకి వెళ్ళగా, అక్రమ ఇసుక రవాణా చేసే వ్యక్తులు రెవెన్యూ సిబ్బందిపై దాడులకు పాల్పడ్డారు. వారిపై కేసులు నమోదు కాకుండా ఉండేలా, ప్రస్తుతం అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులతో మంతనాలు చేస్తున్నారు అనే ఆరోపణలు కూడా మండల వ్యాప్తంగా విమర్శలు వెలివెత్తుతున్నాయి. వీరి అక్రమ ఇసుక రవాణా కొనసాగించేందుకు గాను, ఇప్పటికే అధికార పార్టీకి చెందిన నాయకులతోనూ, ఉన్నతాధికారులతోనూ,మంతనాలు జరిపినట్లుగా మండల వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగులపై దాడులకు పాల్పడిన అక్రమ రవాణా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోకపోతే, అక్రమ ఇసుక రవాణా గురించి సోషల్ మీడియా వేదికగా, పలు పత్రికలలో వార్తలు ప్రచురిస్తున్న విలేకరులకు భద్రత ఎక్కడ ఉంటుంది అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి.మేము అధికార పార్టీకి చెందిన వారము, పార్టీ అండదండలు మాకు మెండుగానే ఉన్నాయి, మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అనే ధీమా వ్యక్తం చేస్తున్నట్లు వినికిడి. ఇదిలా ఉండగా అధికార పార్టీకి చెందిన వారైతే ఏదైనా చేయవచ్చా...? ఎవరి మీద అయినా దాడులు చేయవచ్చా..? అని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా మండల వ్యాప్తంగా జరిగే ఈ అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేసే విషయంలో, రెవెన్యూ అధికారులు ఎంతవరకు సఫలత చెందుతారో వేచి చూడాల్సి ఉంది.



## వివాహం ఇష్టం లేక యువతి ఉరేసుకొని ఆత్మహత్య



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 18 అక్షరం న్యూస్‌బీ**

వివాహం ఇష్టం లేక, విద్యను వదులుకొలేక యువతి ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన ధర్మారం పోలీస్ స్టేషన్ పరిదిలోని కటికెన పల్లి గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది. ఎస్ఐ శీలం లక్ష్మణ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కటికెనపల్లి గ్రామానికి చెందిన కాల్వ సంధ్య ( 22) కు పై చదువులు చదవాలనె కోరిక ఉండగ తల్లిదండ్రులు మంచి సంబంధం వచ్చిందని వివాహం చేసుకోమని, వివాహం జరిగిన తర్వాత కూడా చదువుకోవచ్చని నచ్చజెప్పి పెళ్లి నిర్ణయింపజేశారు. సంధ్యకు పెళ్లి చేసుకోవడం ఇష్టం లేక చదువును వదులు కొలేక మానసిక వేదనకు లొనై ఆదివారం రాత్రి తన గదిలో వాసానికి చున్నితొ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తండ్రి కాల్వ కనకయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శీలం లక్ష్మణ్ తెలిపారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన...!



### -ఆసక్తిగా తిలకించిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులు.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 18 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం హనుమాజీపేట ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజున పుస్తక ప్రదర్శన జరిగింది. పాఠశాలలో ఏర్పాటు చేయబడిన పుస్తక ప్రదర్శనను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కోమని టంగుటూరి వీరేశలింగం చెప్పారని పుస్తక పఠనం వల్ల విజ్ఞానం కలుగుతుందని గ్రంథాలయాలు జ్ఞాన భాండాగారాలని గ్రంథాలయాల ప్రాముఖ్యతను గురించి ఉపాధ్యాయులు శ్రీ కంటే సతీష్ కిరణ్ విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుమల జగన్నాథ ఆచార్యులు, ఉపాధ్యాయులు రమాదేవి, సరోజ , మరియు అరుణ పాల్గొన్నారు కాగా విద్యార్థులు ఈ పుస్తక ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.

## కాల్ సెంటర్ ఫిర్యాదులను డిజిటలైజ్ చేయాలి.....

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, ధాన్యం, పత్తి కొనుగోళ్లలో ఫిర్యాదుల నమోదుకు 1077కు కాల్ చేయాలి...**

**కాల్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 18( అక్షరంన్యూస్)**

కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ కు వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు డిజిటలైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లో ఉన్న కాల్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లి కాల్ సెంటర్ లో నమోదైన ఫిర్యాదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే, ధాన్యం కొనుగోలు, పత్తి కొనుగోలులో ప్రజలకు, రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని, ఆ ఫిర్యాదులను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 1077 కు వచ్చే ప్రతి ఫిర్యాదులను డిజిటలైజేషన్ చేసి ప్రతిరోజు నివేదిక అదనపు కలెక్టర్ కు అందించాలని కలెక్టర్ అన్నారు. కాల్ సెంటర్ కు వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారం లభించేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, కాల్ సెంటర్ ఇంచార్జ్ రజిత, అధికారులు, తదితరులు ఉన్నారు.

## బియ్యం గింజ కొలతలు వేసి ధాన్యం కొనుగోలు మూర్ఖత్వం..

### రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నిబంధన ఎత్తివేయాలి..

### శ్రీలంకలో రైతులు, శ్రామికులు మద్దతు తో నూతన ప్రభుత్వం...

**ఖమ్మం/ వైరా నవంబర్ 18 (అక్షరంన్యూస్)**



వైరా:- సన్న రకాల ధాన్యం కొనుగోలు కు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలు వరి పంట పండించిన రైతులను అవమానం చేసే మూర?త్వం చర్య లాగా ఉంది అని తక్షణమే బియ్యం గింజ కొలతలు వేసి ధాన్యం కొనుగోలు చేయాలి అనే ప్రభుత్వ నిబంధనలు ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.సోమవారం వైరా సిపిఎం కార్యాలయం లో జరిగిన స్టడీ సర్కిల్ లో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు లేకుండా సన్న రకాల ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 32 రకాల ధాన్యాన్ని సన్న రకాల ధాన్యం గా గుర్తించి బోనస్ ఇస్తామని ప్రకటించింది అని కొనుగోలు సమయం లో ధాన్యం లో వడ్లు తీసుకుని బియ్యం చేసి మైక్రో మిషన్ లో బియ్యం గింజ పొడవు, వెడల్పు కొలతలు వేసి ప్రభుత్వం నిర్ణయం చేసిన కొలతలు ఉంటే మాత్రమే సన్న రకాల ధాన్యం గా గుర్తించి బోనస్ ఇవ్వటానికి ప్రయత్నిస్తూ రైతులను ఇబ్బందులు కి గురి చేస్తున్నారని అన్నారు, శ్రీలంకలో ప్రజలు ముఖ్యంగా రైతులు, శ్రామికులు ఆర్థిక సంక్షోభాలు నుంచి తేరుకుని నూతన ప్రభుత్వం కోసం ఓటు రూపం లో మార్పు తెచ్చారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా స్టడీ సర్కిల్ కన్వీనర్ బొంతు సమత, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్,సినీయర్ నాయకులు తోట నాగేశ్వరరావు, పారుపల్లి కృష్ణారావు,పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, తోట కృష్ణవేణి, నారి కొండ అమరేంద్ర,వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనను విజయవంతం చేయండి



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 18 అక్షరం న్యూస్**

డిసెంబర్ 1వ తేదీన హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహగర్జనకు రాష్ట్రంలో ఉన్న మాలలు అందరూ కదిలి రావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు నల్లాల కనకరాజు టీమ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బద్దం డేనియల్ పిలుపునిచ్చారు ఉమ్మడి జిల్లాల కన్వీనర్ దాసరి దశరథం అధ్యక్షతన పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో జరిగిన మాల సింహగర్జన కరపత్రం విడుదల కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వర్గీకరణ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలలకు మాల ఉప కులాలకు చేయబోతున్న కుట్రలను ఈ సభ ద్వారా తిప్పి కొట్టాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రామగుండం కన్వీనర్ మద్దెల శ్రీనివాస్ కో కన్వీనర్ కడమండ శ్రీహరి కోదాటి రాజ కొమురయ్య ఎలుకల లింగమూర్తి బొల్లం లక్ష్మణ్ కొండ కుమార్ ఈ సారపు రమేష్ కోదాటి మహేందర్ నల్లాల సాయికృష్ణ పాల్గొన్నారు

## అర్ధనారీశ్వరునికి శివలింగాభిషేకం..

**ఖమ్మం/ వైరా నవంబర్ 18 (అక్షరంన్యూస్)**





వైరాలోని సాయి నగర్ లో ఉన్న షిరిడి సాయి మందిరంలో కార్తీక మాసం మూడో సోమవారం అర్ధనారీశ్వరుని అలంకారంతో భక్తులకు కనువిందు చేసిన శివలింగానికి అభిషేకం సోమవారం భక్తుల స్వహస్తాలతో ఘనంగా నిర్వహించారు .మందిర అర్చకులు ఆశిష్ పాండే భక్తులకు వివరిస్తూ పార్వతీ పరమేశ్వరులు ఒకటిగా ఉండడాన్ని అర్ధనారీశ్వరము అని పురాణాల్లో చెప్పబడిందని కాలి బొటన వేలి వరకు సమానంగా అంటే నిలువుగా చెరిసగముగా ఉన్న మగ ఆడ రూపాలు ఒకటిగా ఉండడం అర్థ (సగమై) నారి (స్త్రీ) ఈశ్వర( సగమైన పురుషుడు) (కలిగి ఉన్న రూపం) అవుతుంది తల ఆలోచనకి పాదం ఆచరణకి సంకేతాలు అయితే పార్వతీ పరమేశ్వరులు తల నుండి కాలి వరకు సమముగా నిలువుగా ఉంటారంటే ఇద్దరి ఆలోచనలు ఆచనలు ఒకటే అన్నమాట అని అర్థమని లోకములో భార్యాభర్తలు అన్యోన్యంగా తప్పు అయిన ఒప్పైనా ఆలోచనలోనూ కర్మలలోను కార్యాల లోను నిర్ణయాలలోనూ నిర్మాణాలలోనూ ఒకటిగా చెరిసగముగా ఉండాలని హిందూ పురాణాలు అర్ధనారీశ్వరాన్ని చూపడం జరిగిందని తెలిపారు. పరమేశ్వరుని అంబికను ఏక భావంతో భక్తితో సేవించాలని అప్పుడే అధిక సుఖం కలుగుతుందని తెలిపారు. ఈ అభిషేక కార్యక్రమంలో మందిర చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు రాజేశ్వరి దంపతులు కోశాధికారి లగడపాటి బోస్ లక్ష్మి దంపతులు మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతులు రంగా సత్యనారాయణ వాసవి యన్నం నాగేంద్రరావు మాణిక్యమ్మ బొగ్గవరపు రామారావు సునీత మిట్టపల్లి నాగేంద్రబాబు దంపతులు రాయపూడి వెంకటేష్ రజిని వై బుచ్చి రామారావు శ్రీదేవి దంపతులు చెరుకూరి వెంకటేశ్వరరావు ఏలూరు నరసింహారావు లోకా రమాదేవి తదితరులు అభిషేకంలో పాల్గొన్నారు.

## సుశీలమ్మకు నివాళులర్పించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి..

### కాంగ్రెస్ నేత గణేశుల రవిని పరామర్శ..

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్)**



తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత గణేశుల రవి మాతృమూర్తి సుశీలమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి సోమవారం గణేశుల రవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను రవిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. నెలరోజుల వ్యవధిలోనే రవి తన తండ్రి వెంకయ్య, సోదరుడు శ్రీనివాసరావు, ప్రస్తుతం తల్లిని కోల్పోవడంతో పలువురు ద్విగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు, దిరిశాల నరసింహారావు, రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి, కలకోడిమ మాజీ సర్పంచ్ ఆదూరి దాసు రావు, పైడిపల్లి రవి, కళ్యాణపు వెంకటయ్య, మాజీ సర్పంచ్ రాములు, సొసైటీ వైస్ చైర్మన్ పొనుగుమాటి రమేష్, చేదే వెంకటేశ్వరరావు, కళ్యాణపు నాగేశ్వరావు, తెనాలి సత్యం, నాయుడు అప్పారావు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ పాషా, తదితరులు ఉన్నారు.



# సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న సింగరేణి కార్మికులు

**సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని డైరెక్టర్ కు మెమోరాండం అందించిన: సి.ఐ.టియు**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.18/ అక్షరం న్యూస్‌బీ సింగరేణిలో అండర్ గ్రౌండ్ మరియు ఓపెన్ కాస్ట్ లలో పనిచేసే కార్మికులకు ప్రకృతికి విరుద్ధంగా పనిచేస్తున్నందున వృత్తిపరమైన జబ్బులతోపాటు ఇతర ప్రాణాంతకమైన డబ్బులుతో సతమతమవుతున్న కార్మికులకు సరైన వైద్యం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు తో కూడిన బృందం డైరెక్టర్ పా వెంకటేశ్వర్ రెడ్డి కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక నేతలు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అనేక అవార్డులు పొందు తున్న కంపెనీ లో పనిచేస్తున్న కార్మికులకు వైద్య సౌకర్యం అందించటంలో యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నదని, కార్మికులకు వైద్య సౌకర్యం అందించడానికి వైద్య వ్యవస్థను ప్రాక్షాలన చేయాల్సిన అవసరం ఉన్నదని, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ కోరుతున్నదని, సింగరేణి హాస్పిటల్స్ లో డాక్టర్లు, స్పెషలిస్టులు, మరియు సరిపడా సిబ్బంది లేనందువల్ల కార్మికుల కు సరైన వైద్యం అందక తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ,అలాగే సరైన యంత్రాలు టెక్నీషియన్స్ లేకపోవటం వల్ల సింగరేణి ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నదని, ఒక్క స్కానింగ్ మిషన్ కంపెనీలో కాకుండా ప్రైవేటు వారితో చేయించడం వల్ల ఒక్కొక్క దానికి రూ. 5000 రూపాయలు చెల్లించాల్సి వస్తుందని, దాని అసలు ధర రు.1800/-. కానీ మధ్య దళారులు 3200 చొప్పున కొన్ని కోట్ల రూపాయలు కాజేస్తున్నారని తదితర సమస్యలతో కూడిన మెమోరాండం ఇవ్వండం జరిగిందని వెంటనే స్పందించిన డైరెక్టర్ కార్పొరేట్ హాస్పటల్ కు రిఫర్ చేసే సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆన్లైన్లో వైద్యం చేకూరే విధంగా సర్కులర్ జారీ చేసేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొత్తగూడెం బ్రాంచ్ జి రాజారావు, యూనియన్ రాష్ట్ర నాయకులు సూరం ఐలయ్య, ప్రభాకర్ రావు ,మంద నర్సింహారావు,జె బి సి సి ఐ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 18 /అక్షరం న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ వ్యాఖ్యానించారు. నార్సింగి గ్రామానికి చెందిన లలిత, సోని, జుబేదా కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ స్థానిక కౌన్సిలర్ ఉషారాణితో కలిసి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు ఎంతో ఉపయుక్తమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఎంతో చొరవతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది పేదలకు వైద్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎంతో మందికి ఈ పథకం అందేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 18 /అక్షరం న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చొరవతో పని చేస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ దుర్గానగర్, లక్ష్మిగూడ, బృందావన్ కాలనీలలో స్థానికుల విజ్ఞప్తి మేరకు నూతన సీసీ రోడ్ల కోసం, నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనుల కోసం బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో కాసేపు ముచ్చటించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా త్రాగునీటి కొరత, నూతన వీధి దీపాలు వంటి సమస్యల గురించి ఆయన దృష్టికి పలువురు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో చర్చించారు. అనంతరం తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. కనీస మౌలిక సదుపాయాలను కల్పించడంలో తగ్గకుండా పని చేస్తున్నామన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తినా వాటి పరిష్కారానికి చొరవ చూపుతున్నట్లు వివరించారు. మంచినీరు, రోడ్లు, వీదిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ జనార్ధన్, జీహెచ్ ఎంసీ ఏఈ నరసింహమూర్తి, జలమండలి అధికారులు మేనేజర్ రేణుక, జీహెచ్‌ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, జలమండలి వర్క్ ఇన్‌స్పెక్టర్ జియా వినయ్, బీజేపీ నాయకులు, స్థానికులు జనార్ధన్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, శ్రావణ్ కుమార్, హనుమంత్ రెడ్డి, ధన్‌రాజ్, సతీష్, రంజిత్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్దతు ధరపై పత్తి పంటను కొనుగోలు చేయాలి.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**తేమ శాతం ప్రకారం పత్తి పంటకు మద్దతు ధర చెల్లింపు..**

**రైతుల పొలాల వద్దే తేమ శాతం పరీక్షించాలి..**

**ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్ జిన్నింగ్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం /తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్)

జిన్నింగ్ మిల్లులకు వచ్చే పత్తి పంటను మద్దతు ధరపై కొనుగోలు చేయాలని, తేమ శాతం ఆధారంగా రైతులకు చెల్లింపులు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్ జిన్నింగ్ మిల్లును అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్, పత్తి పంట ఎన్ని ఎకరాలలో పండించారు, ఎప్పుడు తీసుకొని వచ్చారు, తేమ శాతం ఎంత ఉంది, మొదలగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.పత్తి పంట 8 శాతం తేమ ఉంటే క్వింటాల్ 7521 రూపాయల మద్దతు ధర వస్తుందని, 8 నుంచి 12 శాతం వరకు పెరిగే ఒక్కో శాతానికి 75 రూపాయల చొప్పున క్వింటాల్ కు మద్దతు ధర తగ్గించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

జిన్నింగ్ మిల్లుకు వచ్చిన తర్వాత తేమ శాతం రానిపక్షంలో రైతులు రవాణా ఖర్చులు నష్టపోతున్నారని, గ్రామాల వద్ద, రైతుల పొలాల వద్దే తేమ శాతం పరిరక్షించేందుకు గల అవకాశాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పత్తి పంట అధికంగా పండే గ్రామాలలో అదనంగా తేమ శాతం యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రైవేట్ వ్యాపారస్తులు తేమ శాతం చూడకుండా కొంటున్నారని, దీని వల్ల రైతులు నష్టపోతారని, రైతులు పత్తి పంట ఆర బెట్టుకుని సీసీఐ కేంద్రాల ద్వారా మద్దతు ధరకు పత్తి విక్రయించాలని, మద్దతు ధర కంటే ఎక్కువ వస్తేనే ప్రైవేట్ వ్యాపారస్తులకు పత్తి అమ్మాలని కలెక్టర్ సూచించారు. జిన్నింగ్ మిల్లులకు వచ్చే రైతులకు టోకెన్ జారీ చేసి ఎప్పటికప్పుడు తేమ శాతం పరిశీలించి నాణ్యమైన పత్తి కొనుగోలు చేయాలని అన్నారు. కౌలు రైతుల వద్ద నుంచి కూడా పంట కొనుగోలుకు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిన్నింగ్ మిల్లులో పత్తి ప్రాసెసింగ్, ప్యాకింగ్ తీరును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.తనిఖీ సమయంలో జిన్నింగ్ మిల్ వద్ద మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బి. హరినాథ్ బాబు, సెక్రటరీ పి. వీరాంజనేయులు, తల్లంపాడు ఏఈఓ వి. హిమ బిందు, ఖమ్మం రూరల్ ఎం.ఏ.ఓ. జే. ఉమా నగేష్, అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు.

## 20 వ తేదీన అయ్యప్ప స్వామి మహాపడిపూజకు హాజరు కావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 18 /అక్షరం న్యూస్: మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని లాలమ్మ గార్డెన్ లో నిర్వహించబోయే అయ్యప్ప స్వామి మహాపడిపూజకు హాజరు కావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్‌ను నిర్వాహకులు కోరారు. ఈ మేరకు నిర్వాహకులు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈ నెల 20 వ తేదీన లాలమ్మ గార్డెన్స్ లో దిలీప్ సూపర్ మార్కెట్ వద్ద జరిగే అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యేను ఆహ్వానించినట్లు వివరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, కార్యనిర్వాహక అధ్యక్షులు కిరణ్ కుమార్, తలారి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## శుభకార్యంలో పాల్గొన్న టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / నవంబర్ 18 /అక్షరం న్యూస్

న్యాల్కల్ మండల్ ముంగి గ్రామానికి చెందిన మాణిక్ రెడ్డి కుమార్తె సారీ ఫంక్షన్లో లో పాల్గొని అక్షంతలు వేసి ఆశీర్వదించిన టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి మాజీ సర్పంచ్ అశోక్ నీలం రెడ్డి వెంకట్ రెడ్డి బిజీ సందీప్ పర్వేస్ గోవర్ధన్ రెడ్డి నవీద్ ముదస్సిర్ తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం లో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్...

- **ముఖ్య అతిథితులు గా పాల్గొన్న పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**
- **మంత్రి వర్యులు దామెదర రాజనర్సింహ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి....**



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 18 / అక్షరం న్యూస్: - కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా విస్తృతస్థాయి సమావేశం సంగారెడ్డి పట్టణ కేంద్రంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ జహిరాబాద్ నియోజకవర్గం మండల అధ్యక్షులు, బ్లాక్ ప్రెసిడెంట్లు, ముఖ్య కార్యకర్తలతో కలిసి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కులగణన, స్థానిక సంస్థల ఎన్నికలు, జిల్లా లో పార్టీని బలపర్చడం, ఆచరణాత్మక ప్రణాళికలు రూపొందించాడంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులతో బాలల హక్కుల వారోత్సనాల సంబరాలు



హన్మకొండ జిల్లా /బాలసముద్రం /అక్షరం న్యూస్ : అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి ఆధ్వర్యంలో చైల్డ్ రైట్స్ వీక్ సెలబ్రేషన్స్ లో భాగంగా ఈ రోజు మల్లికా%శీ%బ మనో వికాస కేంద్ర%శీ% లో ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లల హక్కుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు జిల్లా లోని వివిధ సంస్థల నుండి దాదాపు వంద మంది పిల్లలు ,టీచర్స్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జడ్జి శ్రీమతి క్షమ దేశ్ పాండే,హన్మకొండ జిల్లా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అధారిటీ సెక్రటరీ పాల్గొని ప్రసంగిస్తూ ప్రత్యేక అవసరాలు కల్గిన బాలబాలికలను కంటికి రెప్పలా కాపాడుకోవాలి. మానసిక దివ్యా%శీ%గులు అయిన చిన్నారులకు ఎలాంటి అవసరాలు ఉన్నా వారికి ఎల్లపుడూ అందుబాటులో ఉంటామన్నారు. వారి గుర్తింపు కార్డులు ,పెన్షన్ కార్డుల ప్రక్రియ సులభతరం చేయాలని కలెక్టర్ కు సంబంధించిన అధికారులకు డి. ఎల్,ఎస్.ఏ తరపున లెటర్ పెడతామని తెలిపారు. మరొక అతిథి డా. కే.అనితా రెడ్డి, కె.యు పాలక మండలి సభ్యురాలు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా లోని మానసిక దివ్యా%శీ%గుల సంస్థలన్నీ ఈ రోజు ఒక వేదిక మీదకి వచ్చి వారి సమస్యల కోసం పోరాడ%శీ% వారికి ఓర్పుతో విద్యని నేర్పుతూ మానసిక పరిపక్వత వచ్చేలా కృషి చేస్తున్న సంస్థలని అభినందించారు. దివ్యాంగుల సేవ దైవసేవ అని ప్రతి ఒక్కరూ ప్రేమతో వారికి సహాయసహకారాలు అందించాలని వారికి అందరిలా అన్నీ హక్కులు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లలు ఆడి, పాడి అలరించారు. జడ్జి క్షమా దేశ్ పాండే,డాక్టర్ అనితా రెడ్డి, వివిధ సంస్థల నిర్వాహకులు స్పందన స్కూలు సుచరిత రెడ్డి,బన్ను స్కూల్ కిరణ్ కుమారి,వసుధ,అతిథి స్కూల్ సుజాత, వికాస్ స్కూల్ విశాలి,నవ్య శ్రీ స్కూల్ శ్రీకాంత్, ఆదర్శ స్కూల్ మణికంఠ, డాను బాస్కో కోషి ఫాదర్,మల్లికా%శీ%బ,ప్రొఫెసర్. పద్మ,కోడ%శీ%, కళ్యాణ్,వివిధ సంస్థల పిల్లలు పాల్గొన్నారు.

# దివంగత శ్రీనివాస జయంతి సందర్భంగా శ్రీ శ్రీనివాస సేవా సమితి ఆద్వర్యంలో దుప్పట్ల పంపిణీ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 18 /అక్షరం న్యూస్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ శ్రీ శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో ప్రజలకు సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహించడం జరుగుతుందని సమితి చైర్మెన్ పెండ్యాల సాయిమాలిక్ అన్నారు. సామాజిక కార్యకర్త పెండ్యాల శ్రీనివాస్ జయంతి పురస్కరించుకొని సమితి చైర్మన్ పెండ్యాల సాయి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం రాత్రి దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా శివరాంపల్లి, అరాంఘర్, శంషాబాద్ రోడ్డు, అత్తాపూర్, హైదర్‌గూడ, మెహదీపట్నం, సరోజిని దేవి కంటి ఆసుపత్రి, మాసబ్ ట్యాంక్ తదితర ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా నిద్రిస్తున్న వారికి దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా సాయిమాలిక్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో జయంతి, వర్ధంతి రోజున నిరుపేదల కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### ఆహార ప్యాకెట్ల పంపిణీ...

సామాజిక కార్యకర్త, సీనియర్ నాయకులు పెండ్యాల శ్రీనివాస్ 56 వ జయంతిని పురస్కరించుకొని శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో పెండ్యాల సాయి మల్లిక్ అనాథ పిల్లలు, పేద పిల్లలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస సేవా సమితి సభ్యులు దినేష్, సన్నీ, రాహుల్, సాయి కిరణ్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో సమగ్ర ఇంటింటి సర్వేను విజయవంతం చేస్తాం

**- కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 18 /అక్షరం న్యూస్: ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో విజయవంతం చేస్తామని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర తెలిపారు. సమగ్ర ఇంటింటి సర్వేను పురస్కరించుకొని కార్పోరేషన్ పరిధిలోని 14 వ డివిజన్ పెబెల్ సిటీలో ఎన్యుమరేషన్ ప్రక్రియను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేషన్ కమిషనర్ మాట్లాడుతూ.. అధికారుల అందరి సమన్వయంతో ఎన్యుమరేటర్లతో సర్వేను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ ఎలాంటి తప్పులు లేకుండా సర్వే ప్రక్రియను పూర్తి చేస్తున్నట్లు వివరించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు.

# నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి..... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- సన్నరకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్..
- కొనుగోలు ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు..
- కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ -18 (అక్షరంన్యూస్)

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వెంటనే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్‌లి కోనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులతో ఎన్ని ఎకరాలలో పంట సాగు చేశారు, ఎంత దిగుబడి వచ్చింది, కొనుగోలు కేంద్రాలకు పంట తెచ్చి ఎన్ని రోజులు అవుతుంది, తేమ శాతం ఎంత ఉంది, టార్పాలిన్ కవర్లు ఇస్తున్నారా, మొదలగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో సన్న రకం ధాన్యం కొనుగోలు రిజిస్టర్ లను పరిశీలించారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. గన్ని సంచులు నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. డెలివరీ సమయంలో నాణ్యతను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. నాణ్యత తక్కువ, చిరిగి ఉన్న గన్ని సంచులు వినియోగించవద్దని, సరఫరా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పాలేరు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇప్పటి వరకు 99 మంది రైతుల వద్ద నుంచి పంట కొనుగోలు పూర్తి చేశామని అన్నారు తేమ రాగానే వడ్లకు కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, ఇది ప్రత్యేకంగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం అమ్మే సమయంలో రైతులు సమర్పించిన బ్యాంకు ఖాతాల్లో బోనస్ డబ్బులు పడ్తాయని అన్నారు.మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట ఐ.కె.పి. ఇన్చార్జి కొత్త జ్యోతి, ఏ.పి.ఎం. సత్యవర్దన్ రాజ్, ఏ.ఓ. రామడుగు వాణి, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు వింటూ..అభయమిస్తూ..

- క్యాంపు కార్యాలయంలో వినతులు స్వీకరించిన ఎంపీ రఘురాం రెడ్డి
- ఖమ్మం తల్లాడ నవంబర్ 17లి లిసమస్యలు వింటూ..అభయమిస్తూ..
- క్యాంపు కార్యాలయంలో వినతులు స్వీకరించిన ఎంపీ రఘురాం రెడ్డి
- ఖమ్మం/తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్)



ఖమ్మం: తనను కలవడానికి వచ్చిన ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ.. వారి అర్జీలు స్వీకరిస్తూ.. సమస్యలు వింటూ.. వాటిని పరిష్కరిస్తామని చెబుతూ..అండగా నిలిచారు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి. సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు క్యాంపు కార్యాలయంలో.. ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా.. పలువురు వివిధ సమస్యలను వివరించగా.. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అభయమిచ్చారు. ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి.. ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారుల పర్యవేక్షణలోపంతో ప్రజాధనం వృధా

### ద్వంసమైన డ్రైనేజీని పరిశీలించిన ఎమ్మెల్యే



నాణ్యతాలోపంవల్లే డ్రైనేజి ద్వంసమైంది ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.18/ అక్షరం న్యూస్: కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు మేదరబస్తీలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన డ్రైనేజి ద్వంసం అవడంతో స్థానికుల ఫిర్యాదుమేరకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మంగళవారం ద్వంసమైన డ్రైనేజీని పరిశీలించారు. డ్రైనేజి పునర్నిర్మాణంకోసం సత్వరమే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. డ్రైనేజి దుస్థితిపై మున్సిపల్ శాఖ అధికారులను మందలించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నిర్మాణంలో నాణ్యత లోపించడం వల్లే డ్రైనేజి ద్వంసమైందని, ఇది ముమ్మాటికీ అధికారుల్లో పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల అవినీతికి పాల్పడటం వల్లే లక్షలాది రూపాయల ప్రజాధనం వృధా అయిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఎలాంటి లోపాలు జరిగినా ఉపేక్షించేదిలేదన్నారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, అధికారులు వున్నారు.

# రైలు కిందపడి మహిళా మృతి

ఓదెల/పెద్దపల్లి నవంబర్ 18(అక్షరం న్యూస్) ఓదెల రైల్వే స్టేషన్లో ఇంటర్సిటీ రైలు కింద ప్రమాదవశాత్తు పడి మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన నరసమ్మ వయసు 60 సంవత్సరాలు ఓదెల గ్రామంలో బంధువులు చనిపోవడంతో దినకర్మ కార్యక్రమానికి ఇంటర్సిటీ రైలు ఓదెల రైల్వే స్టేషన్లో దిగుతున్న క్రమంలో రైలు కదలడంతో ప్రమాదవశాస్తూ కాలుజారి రైలు కిందపడి మృతి చెందిందని తెలిపారు బంధువుల దినకర్మ కార్యక్రమానికి వచ్చి తాను కానరాని లోకానికి వెళ్లిపోయిన సంఘటన చెరగడంతో కుటుంబంలో ఒక్కసారి విషాదఛాయలు నెలకొన్నాయి

# నేడు నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు హాజరై అభిప్రాయాలు తెలపాలి ...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



నేడే (నవంబర్ 19) ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి కమీషన్ ప్రతినిధుల బృందంచే ప్రజాభిప్రాయ సేకరణ..

ఖమ్మం /తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్)

నేడు (నవంబర్-19) ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి కమీషన్ ప్రతినిధుల బృందంచే నిర్వహించు ప్రజాభిప్రాయ సేకరణలో ఉమ్మడి ఖమ్మం (భద్రాద్రి కొత్తగూడెం) జిల్లాలకు చెందిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాలను తెలపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బిసి వర్గాల విద్య, ఉద్యోగాలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బిసి కమీషన్ ప్రతినిధుల బృందం నేడు ఖమ్మంకు రానుందని కలెక్టర్ అన్నారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని కలెక్టర్ అన్నారు. వ్రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలు మొదలగునవి ఆరు సెట్లలో వెరిఫికేషన్ అఫిడవిట్ తో పాటుగా (రూ. 20/- నాన్-జ్యూడిషియల్ స్టాంపు పేపరుపై) నిర్దేశిత నమూనాలో తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమీషన్ కు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు పై కనీస మద్దతు ధర గురించి రైతులకు అవగాహన



**హైదరాబాద్,**నవంబర్ 18అక్షరం న్యూస్:

వరి ధాన్యం కొనుగోలు పై కనీసం మద్దతు ధర గురించి రైతులకు అవగాహన కల్పించిన కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శిక్షణ పొందుతున్న మల్లా రెడ్డి యూనివర్సిటీలో బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న విద్యార్థినిలు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 18న శనివారం దుపహాడ్ గ్రామంలో గ్రామ పంచాయితీ దగ్గర వరి కనీస మద్దతు ధర పై రైతులకు విద్యార్థినిలు అవగాహన కల్పించారు. గ్రేడ్ ఎ రకము (క్వింటాల్ కు?2320)మరియు సాధారణ రకము(క్వింటల్ కు?2300) గురించి వివరంగా చెప్పడం జరిగింది. నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు.తేమ శాతం 17% ఉండాలని చెప్పారు. అదేవిధంగా రైతులు ప్రతి సీజన్ కి వరి ధాన్యాన్ని కొనుక్కొని నారు పోయవలసిన అవసరం లేదని మనం పండించిన వరి ధాన్యం నాణ్యంగా ఉండి, చీడపీడలు ఆశించకుండా జాగ్రత్తపడి అదే వరి విత్తనాన్ని మరొక సీజన్ కి వాడుకోవచ్చు అని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సైదులు, కోట బొర్రమ్మ,లచమ్మ,దుర్గమ్మ,శ్రీనివాస్,నవీన్, విద్యార్థినిలు సి.హెచ్ ఐశ్వర్య, కె.అక్షయ, యం.అక్షిత, వి.అమూల్య, ఎల్. భావణ, కె.భవాని, కె. భవ్య, పి. దీక్షిత, కె.దీప్తి ప్రియ పాల్గొన్నారు.

# శివాలయంలో నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు



సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు.

**హైదరాబాద్,**నవంబర్ 18 (అక్షరం న్యూస్:

కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా మండల, పట్టణంలోని శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. స్థానిక అన్నపూర్ణ విశ్వేశర ఆలయంలో పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక రుద్రాభిషేకం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వేతమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. మండలంలోని సోమప్ప ఆఏదవాలయంలో ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస -శాస్త్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మహిళలు వేకువ జామునే తలంటుస్నాన మాచారించి ఆలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు, పర్యవేక్షించారు.

# 29న సిపిఎం జిల్లా బహిరంగ సభను జయప్రదం చేయండి



**హైదరాబాద్,**నవంబర్ 18 అక్షరం న్యూస్:

పెన్ పహాడ్ సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా 3వ మహాసభల సందర్భంగా నవంబర్ 29న గాంధీ పార్కులో జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం అనాజిపురం గ్రామంలో కరపత్ర ఆవిష్కరించి సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి ఆయన గ్రామ శాఖ సమావేశం సమావేశంలో మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు. మాట్లాడుతూ నవంబర్ 29న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ లో వేలాది మందితో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు అనాజిపురం గ్రామం నుండి వందలాది మందిని సమీకరణ చేస్తున్నట్లు చెప్పారు. 12 సంవత్సరాల తరువాత సూర్యాపేట పట్టణంలో సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు జరుపుకోవడం సంతోషదాయకం అన్నారు. నవంబర్ 29న గాంధీ పార్క్ లో జరిగే బహిరంగ సభకు సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్, బీవీ రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శితమ్మినేని వీరభద్రం సిపిఎం రాష్ట్ర కార్యదర పాల్గొననున్నారు



# సొంత నియోజకవర్గంలోనే భూములు లాక్కున్నాడంటే

**సీఎం ఎంత దుర్మార్గుడో తెలుస్తుంది**

**రైతుల జీవనాధారాన్ని గుంజుకుంటే ఏలా బతుకుతారు?**

**మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**

హైదరాబాద్, నవంబర్ 18(అక్షరంన్యూస్)

: సీఎం సొంత నియోజకవర్గంలో గిరిజనులపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా ఆ భూములను ఆధారంగా చేసుకొని బతుకుతున్న వారి జీవనాధారాన్ని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. లగచర్లలో అర్ధరాత్రి సమయంలో పోలీసులు సృష్టించిన అరాచకంపై బాధితులు ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాలోతు కవితతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. గత 9 నెలలుగా తమ భూములు ఇవ్వమని లగచర్ల రైతులు చెబూతునే ఉన్నారని సత్యవతి రాథోడ్ అన్నారు. భూములు తీసుకుంటామంటే ఆవేశంలో కొంతమంది దాడి చేశారని చెప్పారు. దాన్ని సాకుగా చూపి మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. అర్ధరాత్రి కరెంట్ తీసేసి, ఇంటర్ నెట్ బంద్ చేసి మహిళలను హింసించారని.. కొట్టారని.. బూతులు తిట్టారని అన్నారు. 51 మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారని.. ఊళ్లో ఉన్న మగవాళ్లంతా పారిపోయారని చెప్పారు. మళ్లీ ఏం చేస్తారోనని ఇప్పటికీ భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ధర్మ పోరాటానికి అండగా ఉండాలని రైతులు అన్ని పార్టీల నాయకులను కోరారని సత్యవతి రాథోడ్ తెలిపారు. బీఆర్ఎస్ వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికీ కూడా పోలీసులు గ్రామంలోకి వచ్చి ఇంకా అరెస్ట్ లు చేస్తున్నారని పేర్కొన్నారు. బాధితులకు ఉరి శిక్ష పడుతుందని రేవంత్ రెడ్డి సోదరుడు బెదిరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ భూములు గుంజుకుంటామని చెబుతున్నాడని మండిపడ్డారు. ఢిల్లీలో మాత్రమే న్యాయం జరుగుతుందని భావించి ఇక్కడకు వచ్చామని తెలిపారు. జాతీయ మానవహక్కుల కమిషన్ ను కలిసి పోలీసులు చేసిన అఘాయిత్యాలపై వివరించామని స్పష్టం చేశారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ, మహిళ కమిషన్ ను కూడా కలుస్తామని వెల్లడించారు. న్యాయం జరుగుతుందని భావిస్తున్నామని అన్నారు.. రాష్ట్రపతి కూడా ఆదివాసీ బిడ్డే అని.. ఆమె మాకు సమయం ఇస్తే వారికి కూడా ఈ సంఘటనను వివరిస్తాని తెలిపారు. కొద్ది రోజులుగా బాధితుల ఆవేదన చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని అన్నారు. లగచర్ల బాధితులందరికీ బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని తెలిపారు. తండ్రుల వారసత్వంగా వచ్చిన భూములను ఫార్మా కంపెనీ ఇవ్వాలని అంటున్నారని మాలోతు కవిత అన్నారు. ఫార్మా సిటీ కోసం గత ప్రభుత్వం ఇప్పటికే భూములు సేకరించిందని.. దాన్ని కాదని గిరిజనుల భూములను రేవంత్ రెడ్డి లాక్కుంటున్నాడని మండిపడ్డారు.

# ఫార్మా కంపెనీలపై సీఎంకు ఎందుకంత ప్రేమ

- **జనాల కంటే మీకు ఫార్మా కంపెనీలే ముఖ్యమా..?**
- **పోలీసుల వైఫల్యంతో లగచర్ల ఘటన**
- **బాధితులతో ములాఖత్ అయిన బీజేపీ నాయకులు డీజే అరుణ, ఈటల రాజేందర్**

హైదరాబాద్, నవంబర్ 18(అక్షరంన్యూస్)

ఫార్మా కంపెనీలపై ముఖ్యమంత్రికి ఎందుకంత ప్రేమ అని బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న 16 మంది లగచర్ల బాధితులతో బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్ అయ్యారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ.. ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని నిలదీశారు. లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని రైతులు 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని పేర్కొన్నారు. రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే కలెక్టర్ ఒక్కరే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. పోలీసుల వైఫల్యంతోనే లగచర్ల ఘటన జరిగిందని డీకే అరుణ అన్నారు. సీఎం రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను భయపెట్టారని తెలిపారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పారన్నారు. ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారని పేర్కొన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వాళ్లను వదిలేసి మిగతా వాళ్లను అరెస్ట్ చేశారని అన్నారు. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వాళ్లను కలిసి మాట్లాడితే బాగుండేదని అన్నారు. కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేపించి ఇలా చేయడం కరెక్టు కాదని స్పష్టం చేశారు. సీఎం సోదరుడు అక్కడికి వెళ్ళవచ్చు కానీ నన్ను అక్కడికి వెళ్లకుండా ఎందుకు అడ్డుకున్నారని డీకే అరుణ ప్రశ్నించారు. రైతులతో దౌర్జన్యంగా బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారని తెలిపారు.

# వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలి...

**రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్**

**అయిన వి. జ్యోతిర్మయి, టాస్క్ ఫోర్స్**

**ఖమ్మం జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు..**

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 18 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో సోమవారం రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారులు, పలు ఆహార తయారీ కేంద్రాలు, అల్లం వెల్లుల్లి స్టోరేజ్, విక్రయ కేంద్రాలు, స్వీట్ తయారీ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.



తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పి. రోహిత్ రెడ్డి, పి. స్వాతి, పి. మనోజ్ కుమార్, బి. రతన్ రావులతో కూడిన బృందం ఖమ్మం పట్టణంలో రిక్కా బజార్ లోని మ్యాజిక్ అల్లం, వెల్లుల్లి తయారీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు జరపగా, తనిఖీల్లో పలు ఉల్లంఘనలు బయటపడ్డాయి.

ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ లైసెన్స్ లేకుండా తయారీ, స్టోరేజ్, విక్రయ యూనిట్ చట్ట బద్ధమైన లైసెన్స్ లు లేకుండా బిజినెస్ జరుపుతున్నందున, అల్లం వెల్లుల్లి మిశ్రమాల యొక్క బాటిల్స్ పై లేబుల్ లోపాలు బ్యాచ్ నంబర్,

ఎఫ్ ఎస్ సి ఐ లోగో తయారీ, రీప్యాకింగ్, చిరునామా సరైన వివరాలు లేనందున, నిర్వహణ లోపాలు నిల్వ ప్రాంగణం అపరిశుభ్రంగా ఉండటం, అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను డిటర్జెంట్లు, ఫినాయిల్ వంటి రసాయనాల పక్కనే నిల్వ చేయడం వల్ల అల్లం వెల్లుల్లి తినే ఆహార పదార్థాలు డిటర్జెన్సీ ఫినాయిల్ వంటి కెమికల్స్ తో

క్రాస్ కంటామినేషన్ జరగడం, అది నకిలీ పేస్ట్ అని అనుమానం, పేస్ట్‌లో దుర్గంధం ఉండటం, అతి తక్కువ ధరకు రిటైలర్లకు విక్రయం చేయడం, తద్వారా నాణ్యతా లోపాలు, కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ గా అనుమానించి నమూనాలు సేకరించి, లక్ష 32 వేల విలువగల 960 కేజీల అల్లం, వెల్లుల్లి మిశ్రమాన్ని సీజ్ చేయడం జరిగింది. సేకరించిన నమూనాలను పరీక్ష కోసం ప్రయోగశాలకు పంపిస్తున్నామని అధికారులు తెలిపారు.



చర్చ్ కాంపౌండ్ లో గల విజయలక్ష్మి పిండి వంటలలో పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్న వంట గదిలో ఆహార పదార్థాలు తయారు చేయడం, క్యాన్సర్ కారకాలైనటువంటి రసాయన రంగులను అధిక మోతాదులలో స్వీట్లలో ఉపయోగించడం, బ్యాచ్ నెంబర్ మ్యానుఫ్యాక్చరింగ్ డేట్, లైసెన్స్ నెంబర్ లేనటువంటి 6,550 రూపాయల విలువ గల మిస్ బ్రాండెడ్ పిండి వంటలను, పచ్చళ్లను, ఇతర దుమ్ము, ధూళి అపరిశుభ్ర వాతావరణంలో ఉన్న ఆహారాలను గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేసి, పలు అనుమానిత శాంపిల్లను సేకరించి పరీక్ష నిమిత్తం తరలించడం జరిగింది.

నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేస్తున్నందుకు గాను వారికి నోటీసులు, ఇంప్రూవ్మెంట్ నోటీసులు జారీ చేయడం జరిగింది. అలాగే మయూరి బజార్లో గల హరి స్వీట్ హొూమ్ లో తనిఖీ చేయగా పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో తయారీ నిర్వహించడం, అధిక మోతాదులో రసాయన రంగులను వాడడం, ఎక్స్పైర్ కలర్ స్పేస్ టాపింగ్ క్రీమ్స్, మిల్క్ మిస్టర్ క్రీమ్, ఇతర పదార్థాలు సుమారు 6950 రూపాయలు ఆహార పదార్థాలను గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేసి ఫుడ్ సేఫ్టీ ఆక్ట్ చట్టానికి విరుద్ధంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నందుకుగాను నోటీసులు జారీ చేయడం జరిగింది.

తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా టాస్క్ ఫోర్స్ అధికారులు ఆహార నాణ్యత, ఆహార పరిరక్షణ మీద తీవ్ర హెచ్చరికలు చేశారు. ఖమ్మం పట్టణంలోని కొందరు వ్యాపారులు తాము తయారుచేసి, విక్రయించే ఆహార పదార్థాలలో అధిక మోతాదులో రంగులు వినియోగించడం, అనారోగ్యకరమైన పరిసరాలలో ఆహార పధార్థాలు తయారు చేయడం, ప్రమాదకరమైన రంగులను ఉపయోగించడం, గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయించడం, మిస్ బ్రాండింగ్ ఐటమ్స్ ని కొంతమంది అవగాహన లేక అది తక్కువ సమయంలో అధిక లాభార్జన కోసం ఆహారాన్ని కల్తీ చేయడం వంటి చర్యలు ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయని గుర్తించారు. ఇంకా ఆహార తయారీలో కీటకాలు, దుమ్ము, బూజు వంటి నాణ్యతా లోపాలున్న ముడి పదార్థాలను ఉపయోగించడం, వంట నూనెలను పదేపదే మరిగించడం వంటి చర్యలు అల్సర్, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల వ్యాప్తికి దారితీసే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.



ఈ పరిస్థితుల్లో, ఆహారం విక్రయించే వ్యాపారులు ప్రజలకు సురక్షిత ఆహారం అందించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలు నోటీసులు జారీ చేశారు. నిబంధనలు పాటించని, అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే సీజ్ చేస్తామని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి తేల్చిచెప్పారు. ప్రజల ఆరోగ్యం రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని, వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి, టాస్క్ ఫోర్స్ అధికారులు సూచించారు.

## వాహన వినియోగదారులకు శుభవార్త

**ఇవి వాహనాలతో తగ్గనున్న భారంఎలక్ట్రిక్ వాహనాలతో పెరగనున్న మైలేజీ**

హైదరాబాద్,నవంబర్18( (అక్షరంన్యూస్)

తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మకనిర్ణయం తీసుకుంది. ఇవి వాహనాలను ప్రోత్సహించడం ..తద్వారా కాలుష్యానికి కళ్లెం వేయడం వంటి బృహత్తర నిర్ణయం ప్రకటించింది. దీంతో వాహన కొనుగోలుదారుకలు కూడా భారీ ఊరట దక్కనుంది. అలాగే కాలుష్యం కూడా తగ్గనుంది. ఢిల్లీలోఅనుసరిస్తున్న ఈ విధానంతో మనకు మేలు జరుగనుంది. ఎలక్ట్రిక్ వెహికిల్ అండ్ ఎనర్జీ స్టోరేజ్ పాలసీ 2020-2030 పేరుతో కాలుష్య నియంత్రణ కొత్త పాలసీని తీసుకొచ్చింది. ప్రమాదాల నివారణ, కాలుష్య నియంత్రణకు ఈ విధానం తెచ్చింది. జీవో నెంబర్ 41 ద్వారా తీసుకొచ్చే ఈ విధానం 2026 వరకు అమల్లో ఉంటుంది. తెలంగాణను కాలుష్యరహితంగా మార్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. విద్యుత్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడానికి భారీగా రాయితీలు ఇస్తోంది.

తెలంగాణలో విద్యుత్‌తో నడిచే టూ వీలర్స్, ఆటో, ట్రాన్స్పోర్ట్, బస్సులకు వంద శాతం పన్ను రాయితీ ఇవ్వనున్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు రద్దుచేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం కూడా విద్యుత్ వాహనాలను రోడ్లపైకి భారీగా తీసుకురానుంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో దాదాపు 3 వేలకుపైగా ఈవీలను ప్రవేశపెట్టనుంది. ఎలక్టిక్ర్ వెహికల్స్ ద్వారా కాలుష్యం తగ్గడమే కాకుండా వినియోగదారుల డబ్బులు కూడా ఆదా అవుతాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. కొత్తగా తీసుకొచ్చిన ఈ ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ 31 డిసెంబర్ 2026 వరకు అమలులో ఉంటుంది. రాష్ట్రంలో 15 సంవత్సరాల దాటిన వాహనాలు స్క్రాప్ చేయాలని చెప్పామని అందుకు తగ్గట్టుగానే జిల్లాల్లో ఆటోమాటిక్ టెస్టింగ్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాలం చెల్లిన వాహనాలతో కాలుష్య మాత్రమే కాకుండా ప్రమాదాలు పెరిగి పోతున్నాయి. ఇలాంటివి తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 12 లక్షలు ఉన్నట్టు గుర్తించారు. ఇందులో 75 శాతం టూ వీలర్స్ ఉన్నాయని తెలిపారు. వాటిని కచ్చితంగా స్క్రిప్ చేయాల్సిందేనన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పాలసీతో అనేక ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. గతంలో ఉన్న నియంత్రణలు ఎత్తేయడంతో ప్రజలు కూడా ఈవీలను కొనేందుకు ముందుకు వస్తారని భావిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ఫీజులు, రోడ్డు టాక్స్, రెట్రో ఫిట్మెంట్ ఇన్సెంటివ్‌లు కూడా ఇవ్వబోతోంది. టూ వీలర్లు నుంచి 4 వీలర్లు, కమర్శియల్ వెహికల్స్, టాక్సీలు, టూరిస్టు క్యాబ్‌లు, సొంత కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, బస్సులు వంటి దాదాపు పది రకాల వాహనాలకు 100శాతం రోడ్ టాక్స్, రిజిస్ట్రేన్ ఫీజు, లైఫ్ ట్యాక్స్ పూర్తిగా మినహాయింపు ఇస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న నిబంధనల ప్రకారం రూ. 469కోట్ల వరకు వినియోగదారులకు పన్ను మినహాయింపులు లభించింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609